f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
10-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 221
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, శనివారం, తిథి : దశమి సా.07.18 వరకు, నక్షత్రం: ఆరుద్ర, మ:02.26 వరకు, వర్జ్యం: ఉ.03.46-05.33 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.33 వరకు, రాహుకాలం: ఉ.09.10-10.41 వరకు



## మొరాకోలో మృత్యుఘోష..

1000 దాటిన మరణాలు..
వందల మంది పరిస్థితి విషమం!

11



కేసీఆర్ వేలకోట్లు ఖర్చుచేసేందుకు సిద్ధమవుతున్నారు

కాంగ్రెస్ శ్రేణులకు శిక్షణలో పీసీసీ చీఫ్ రేవంత్ ఆరోపణ

పార్టీ నిర్మాణంలో మండలాధ్యక్షుల పాత్ర కీలకం

మాణిక్‌రావు ఠాక్రే

బీఆర్ఎస్ ఓటమి ఖాయం

ఉత్తమ్ కుమార్ రెడ్డి

# ఈసారి బీఆర్ఎస్‌ను గద్దె దించాల్సిందే

### కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఓవైపు మోడీ.. మరోవైపు కేడీ కుట్రలు : రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు ఓవైపు మోదీ.. మరోవైపు కేడీ కుట్రలు చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వారు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కల్యాణ మండపంలో టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని.. కేసీఆర్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని, వేల కోట్లు ఖర్చుపెట్టేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. నిజాం, రజాకార్ల కంటే దారుణంగా కేసీఆర్ దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇన్నాళ్లూ ఆస్తులు పోగొట్టుకుని, ప్రాణాలకు తెగించి పార్టీని కాపాడుకుంటూ వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా..

..మిగతా 2లో



### శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో మేనిఫెస్టో కమిటీ

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 8 కమిటీలను ప్రకటించిన ఏఐసీసీ

2



### ఉద్రిక్తంగా మారిన కాంగ్రెస్ పోస్టర్ ఆవిష్కరణ



వివరాలు.. 2లో

# నేటి యుగంలో యుద్ధం ఉండకూడదు

జీ20 కూటమిలో కీలక ప్రకటనలు



## 21వ శతాబ్దం చాలా ముఖ్యమైనది

'సబ్‌కా సాథ్.. స్ఫూర్తితో ముందుకెళ్లాలి'..

ప్రపంచంలో నమ్మకాన్ని కోల్పోయేలా ఉక్రెయిన్ యుద్ధం

పరస్పర నమ్మకంతో కలిసి ముందుకు సాగాలి

యుద్ధంతో ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కోవాలి

ప్రపంచానికి కొత్త దిశ, దశ సూచించడానికి కీలక సమయం

పాత సవాళ్లు ఇప్పుడు కొత్త సమాధానాలు కోరుతున్నాయి

హ్యూమన్ సెంట్రిక్ అప్రోచ్‌తో ముందుకు సాగాలి

ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం

జీవ ఇంధనంపై ప్రపంచ కూటమి ఏర్పాటు..

ప్రారంభోపన్యాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

వివరాలు.. 11లో



## జీ20 అతిథుల ముందు.. వాస్తవాలను దాచిపెడుతున్నారు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

కేంద్రంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన రాహుల్

11

విదేశీ అగ్రనేతలకు దేశీయ రుచులు



## మరచిపోని గాయాలెన్నో..?

కేసీఆర్ దొర దగ్గర అందరూ జీతగాళ్ళలాగా ఉండాలనే భావనతో ఉన్నారు

బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**ఖమ్మం, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):** రాములు నాయక్, మదన్ లాల్‌లను కేసీఆర్ తీవ్రంగా అవమానించారని, కేసీఆర్ దొర దగ్గర అందరూ జీతగాళ్ళలాగా ఉండాలి అనే భావనతో ఉన్నారని విమర్శలు గుప్పించారు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్. శనివారం ఈటల మీడియాతో మాట్లాడుతూ.. గిరిజన నియోజకవర్గాలు ఎక్కువఉన్న జిల్లా ఖమ్మం అని, 5 నియోజకవర్గాలు

..మిగతా 2లో

### మంచిమాట

తలదించుకున్న ప్రతివారు
తప్పు చేసినట్లు కాదు
తగ్గిన ప్రతివారు చేతకాని
వారు కాదు కొన్నిసార్లు
నెగ్గడం కంటే తగ్గడం వల్లే
మంచి అవుతుంది.

శుభోదయం

## విమోచన దినోత్సవం అధికారికంగా జరపాల్సిందే

ఉత్సవాల నిర్వహణ విషయంలో రాజీపడేది లేదు

మజ్లిస్ పార్టీని సంతృప్తి పరిచేందుకే జరపడం లేదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్

2





## గ్లోబల్ సిటీగా హైదరాబాద్

డబ్బా బిల్డింగులే కాదు.. అట్రాక్టివ్‌గా కూడా నిర్మాణాలు జరగాలి

కేసీఆర్ దూరదృష్టితోనే తెలంగాణ అభివృద్ధి

మౌళిక వసతుల కల్పనతోనే రియల్ బూమ్

నగర శాంతిభద్రతలకు ప్రభుత్వం పెద్దపీట

రియల్ సదస్సులో ఐటీ మంత్రి కేటీఆర్

వివరాలు.. 2లో

### ప్రజల నీటి కష్టాలు తీర్చే ఎత్తిపోతల

పాలమూరురంగారెడ్డిపై మంత్రి కేటీఆర్

ప్రారంభోత్సవ ఏర్పాట్లపై మంత్రి సమీక్ష



# బాబు అరెస్ట్

- స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసు
- నంద్యాలలో అరెస్ట్.. విజయవాడకు తరలింపు
- ఏ కారణంతో అరెస్ట్ చేశారంటూ బాబు నిలదీత
- చంద్రబాబు అరెస్ట్‌పై కారణాలు ప్రశ్నించిన టీడీపీ నేతలు



### చంద్రబాబును అరెస్టు చేసిన సీఐడీ పోలీసులు

**నంద్యాల, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):**

తనను కూడా అరెస్ట్ చేస్తారేమో.. అయినా భయపడను అన్న రెండ్రోజులకే అనుకున్నట్లుగానే టీడీపీ అధినేత, మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం తెల్లవారు జామున నంద్యాలో అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారు. స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారు. తొలుత నంద్యాలలోని ఆర్.కె.ఫంక్షన్ హాల్ వద్ద ఆయన బస చేసిన బస్సు వద్దకు పోలీసులు చేరుకున్నారు. ఆయనతో మాట్లాడి అదుపులోకి తీసుకున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి చంద్రబాబును అరెస్టు చేసినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. ఆయన కాన్వారులోనే ఎన్ఎస్జీ భద్రతతో విజయవాడ తరలిస్తున్నట్లు తెలిపారు. అరెస్టుకు సంబంధించిన పత్రాలపై చంద్రబాబు సంతకం చేశారు. విజయవాడలోని ఏసీబీ కోర్టులో చంద్రబాబును హాజరుపరిచే అవకాశం ఉంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..

..మిగతా 2లో



### న్యాయం గెలుస్తుంది.. చట్టాన్ని గౌరవిద్దాం

టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబు సూచన

తాడేపల్లి సిట్ కార్యాలయానికి చంద్రబాబు తరలింపు

02



# ఉద్రిక్తంగా మారిన కాంగ్రెస్ పోస్టర్ ఆవిష్కరణలు

**పోలీసులు అడ్డుకోవడంతో వెను తిరిగిన మాణిక్‌రావు ఠాక్రే**

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): చార్మినార్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అనుమతిలేదంటూ పోలీసులు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను అడ్డుకున్నారు. దీంతో శనివారం సాయంత్రం పాతబస్తీలోని గుల్జార్హౌస్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చార్మినార్ వద్ద చేపట్టిన బీజేపీ, బీఆర్ఎస్ దొందూ దొందే'అనే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను పోలీసులు గుల్జార్హౌస్ వద్ద అడ్డుకున్నారు. ఈ కార్యక్రమానికి అనుమతి లేదని చెప్పడంతో ఆయన వెనుతిరిగి వెళ్లిపోయారు. అనంతరం మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొద్దిసేపు అక్కడ నిరసన తెలపడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని సిటీ కాలేజీ వరకు తరలించి వదిలేశారు

**టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ అరెస్ట్**

తెలంగాణలో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆయా పార్టీల నేతలు స్పీడ్ పెంచారు. ఈ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వైఫల్యాలను ఎండగంటి అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎత్తులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే.. 'తిరగబడదాం- తరిమికొడదాం' నినాదంతో కాంగ్రెస్ పార్టీ నేతలు పోస్టర్లను విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో నేడు చార్మినార్ వద్ద 'తోడుదొంగలు' అనే పోస్టర్‌ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ విడుదల చేసేందుకు వచ్చారు. అయితే.. చార్మినార్ వద్ద ఈ కార్యక్రమానికి అనుమతి లేదంటూ పోలీసులు వారిని నిర్బంధించారు. దీంతో అక్కడ కాంగ్రెస్ శ్రేణులకు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో.. మధు యాష్కీతో పాలు పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఈసారి బీఆర్ఎస్‌ను గద్దెదించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

ఈసారి ఎన్నికల్లో క్షేత్రస్థాయి నుంచీ గట్టిగా పనిచేసి పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ నిర్మాణంలో మండల అధ్యక్షుల పాత్ర కీలకమని, పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో గెలిచేలా కృషి చేయాలని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే పిలుపునిచ్చారు. తొమ్మిదిన్నరేళ్లుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులకు గురయ్యారని.. ఈసారి బీఆర్ఎస్‌ను గద్దెదించాల్సిందేనని టీపీసీసీ మాజీ చీఫ్, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, సీనియర్ నేతలు శ్రీధర్‌బాబు, సంపత్కుమార్, చిన్నారెడ్డి, దామోదర రాజనర్సింహ, అంజన్కుమార్, మధుయాష్కీగౌడ్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

## మరచిపోని గాయాలెన్నో.?

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయని, ఆనాదిగా అడవిని, భూమిని నమ్ముకొని బ్రతికే బిడ్డలు గిరిజన బిడ్డలు.. ఇక్కడే ఉంటారన్నారు. వారికి సుఖం, శాంతి నిండు జీవితం అడవుల్లోనే ఉందని, అలా బ్రతికే వారిని కేసీఆర్ హింస పెడుతున్నారని మండిపడ్డారు. భూముల్లోకి పోకుండా ట్రెంచ్‌లు కొట్టారు. మా భూముల్లోకి రావొద్దు అని గిరిజన ఆడబిడ్డలు అడిగితే ఫారెస్ట్ అధికారులతో బూటు కాళ్ళతో తన్నించారని ఈటల ధ్వజమెత్తారు. మిర్చికి మద్దతు కావాలని రైతులు అడిగితే ఇదే ఖమ్మం జిల్లాలో సంకెళ్ల వేయించిన.. మరచిపోని గాయాలు ఎన్నో. ఇన్నీ చేసి దశాబ్ది ఉత్సవాల పేరిట మళ్లీ ఊర్లకు వచ్చి గొర్రె పోతులు కోసి దావతులు ఇస్తున్నారని, ధాన్యం కొనుగోలు చేయడంతో అలసత్వం వల్ల రైతుకు నష్టం వచ్చింది. క్వింటాకు 10 కేజీల ధాన్యం కట్ చెయ్యడమే కాదు మిల్లుకు ట్రాక్టర్ పంపితే 5 వేలు లంచం ఇస్తే కానీ దించుకొలేదని ఈటల వ్యాఖ్యానించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఒక్క కిలో కూడా తరుగు లేకుండా కొనే జిమ్మేదార్ మాది అని ఈటల హామీ ఇచ్చారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చి మిగతా సబ్సిడీ పరికరాలు అన్నీ ఎగబెట్టారు. పంట నష్టపోతే కేంద్రం అందించే ఫసల్ భీమా యోజనకు రాష్ట్ర ప్రభుత్వ వాటా కట్టకుండా నష్టపరిహారం అందకుండా చేసినవాడు కేసీఆర్ అని ఆయన విమర్శించారు. తాను ఇస్తా అన్న పది వేల రూపాయలు కూడా ఇవ్వలేదని, బీజేపీ వస్తే ఫసల్ భీమా యోజన అమలు చేస్తామన్నారు. నేను మాట ఇస్తున్నా.. బీజేపీనీ ఆశీర్వదిస్తే.. 57 ఏళ్ల వారికి పెన్షన్ ఇస్తాం. ముసలి వాళ్ళు ఇద్దరికీ పెన్షన్ ఇస్తాం. ఆడబిడ్డలు సాయంత్రం అయింది అంటే బిక్కుబిక్కుమంటున్నారు. మారుమూల పల్లెల్లో కూడా బెల్ట్ షాపులు పెట్టి మద్యం అమ్ముతున్నారు. గిరిజన గూడెల్లో సారా బట్టీలు తీసేసి కెసిఆర్ లిక్కర్ ను అమ్ముతున్నారు. ప్రతి వందమంది మగవాళ్ళకు ఒక బెల్ట్ షాప్ పెట్టారు. సంపాదించిన పైసలు అన్నీ తాగుడికే పోతున్నాయి. పెన్షన్, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, భీమా అన్నీ కలిసి కెసిఆర్ ఇస్తున్న డబ్బులు 25 వేల కోట్లు అయితే మద్యం ద్వారా మనదగ్గర లాక్కుంటున్న డబ్బులు 45 వేల కోట్లు. రైతురుణమాఫీ డబ్బుల కోసం రింగు రోడ్డు కుదవపెట్టారు, భూములు అమ్ముతున్నారు. దసరా పండుగకు పాడాల్సిన మద్యం వేలం పాట ఇప్పుడే పాడి 2600 కోట్లు తెచ్చి ఇస్తున్నారు. హైదరాబాద్ లో చిన్న అమ్మాయినీ కత్తులు పట్టుకొని చేరిచారు. గిరిజన మహిళను పోలీసులే చెప్పకూడని చోట కొట్టారు. దళిత, గిరిజన ఆడబిడ్డల మీద ఎన్ని దాడులు జరిగినా కెసిఆర్ పట్టించుకోవడం లేదు.

## విమోచన దినోత్సవం అధికారికంగా జరపాల్సిందే

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): తెలంగాణ విమోచన ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలంటూ పోరాటం చేసే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాత విమోచన ఉత్సవాలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మజ్లిస్ పార్టీని సంతప్తి పరిచేందుకే కేసీఆర్.. విమోచన ఉత్సవాలు జరపడం లేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన ఉత్సవాలను తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నాయని దుయ్యబట్టారు. కేసీఆర్ అధికారంగా విమోచన ఉత్సవాలు చేయడం లేదని ఆరోపించారు. నిజాం అరాచక పాలను నుంచి అప్పటి హైదరాబాద్ సంస్థానం విమోచన సందర్భంగా సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగరవేశారని వివరించారు.

# శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో మేనిఫెస్టో కమిటీ



**అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 8 కమిటీలను ప్రకటించిన ఏఐసీసీ**
**ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా దామోదర, పబ్లిసిటీ బాధ్యతలు షబ్బీర్ అలీకి**
**ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్‌గా కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్**
**కమ్యూనికేషన్స్ కమిటీకి జెట్టి కుసుమకుమార్, చార్జిషీట్ కమిటీకి చైర్మన్‌గా సంపత్‌కుమార్**
**ఎట్టకేలకు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్కు పదవి... ట్రైనింగ్ కమిటీ చైర్మన్‌గా నియామకం**
**స్ట్రాటజీ కమిటీ బాధ్యతలు మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావుకు అప్పగింత**

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధమయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ ఎనిమిది కమిటీలను ఏర్పాటు చేసింది. పార్టీ మేనిఫెస్టోను తయారు చేసే బాధ్యతను మాజీ మంత్రి శ్రీధర్‌బాబుకు అప్పగించింది. శ్రీధర్‌బాబు చైర్మన్‌గా మరో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ వైస్‌చైర్మన్‌గా 24 మంది సభ్యులతో తెలంగాణ మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేస్తూ ఏఐసీసీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మేనిఫెస్టో కమిటీ సహా 107 మందితో మొత్తం 8 కమిటీలను ఏఐసీసీ నియమించింది. ఎన్నికల నిర్వహణ, ఏఐసీసీ కార్యక్రమాల అమలు, పబ్లిసిటీ, చార్జిషీట్, కమ్యూనికేషన్స్, ట్రైనింగ్, స్ట్రాటజీ కమిటీలను ఏర్పాటు చేసింది. అన్ని వర్గాల నేతలకు ఈ కమిటీల్లో స్థానం కల్పించింది. మేనిఫెస్టో కమిటీతోపాటు చార్జిషీట్ కమిటీకి ఎక్స్అఫీషియో సభ్యులను కూడా నియమించింది. టీపీసీసీ కమిటీల్లో తనకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని అసంతృప్తితో ఉన్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్కు శిక్షణ కమిటీ బాధ్యతను అప్పగించింది.

**ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్చార్జి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ విడుదల చేసిన టీపీసీసీ కమిటీలు...**

1. ఎన్నికల నిర్వహణ కమిటీ: దామోదర రాజనర్సింహ (చైర్మన్), వంశీచందర్‌రెడ్డి, ఈర్ల కొమురయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నమిండ్ల శ్రీనివాస్, జగన్లాల్ నాయక్, సుప్రభాత్‌రావు, భరత్‌చౌహాన్, ఫక్రుద్దీన్.
2. మేనిఫెస్టో కమిటీ: దుద్దిళ్ల శ్రీధర్‌బాబు (చైర్మన్), గడ్డం ప్రసాద్ (వైస్ చైర్మన్), దామోదర, పొన్నాల, బలరాం నాయక్, ఆర్. దామోదర్‌రెడ్డి, చిన్నారెడ్డి, సంభాని చంద్రశేఖర్, పోట్ల నాగేశ్వరరావు, ఎం.రమేశ్ముదిరాజ్, ఒబేదుల్లా కొత్వాల్, తాహెర్‌బీన్‌హందాన్, ఎర్రశేఖర్, జి. నాగయ్య, గండ్రత్ సుజాత్, రవళిరెడ్డి, కత్తి వెంకటస్వామి, మర్రి ఆదిత్యరెడ్డి, ప్రొఫెసర్ జానయ్య, దీపక్‌జాన్, మేడిపల్లి సత్యం, చందా లింగయ్య, ముమ్మా విజయ్బాబు, చామల శ్రీనివాస్. (ఈ కమిటీకి ఎక్స్అఫీషియో సభ్యులుగా పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేత, అనుబంధ సంఘాల చైర్మన్లను నియమించారు.)
3. ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ: బలరాం నాయక్ (చైర్మన్), ఎన్.పద్మావతిరెడ్డి, నేరెళ్ల శారద, రాపోలు జయప్రకాశ్, వేంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్, కె.కృష్ణారెడ్డి, కె.తిరుపతి, సయ్యద్ నిజాముద్దీన్.
4. పబ్లిసిటీ కమిటీ: షబ్బీర్ అలీ (చైర్మన్), ఈరవత్రి అనిల్ (వైస్‌చైర్మన్), గడ్డం వినోద్, సురేశ్ షెట్కార్, గాలి అనిల్‌కుమార్, కుమార్‌రావు, సంగిశెట్టి జగదీశ్వరరావు, గడుగు గంగాధర్, మన్నె సతీశ్, నాయుడు సత్యనారాయణ గౌడ్, వచన్‌కుమార్, మధుసూదన్‌గుప్తా.
5. చార్జిషీట్ కమిటీ: సంపత్కుమార్ (చైర్మన్), రాములు నాయక్ (వైస్ చైర్మన్), సిరిసిల్ల రాజయ్య, కోదండరెడ్డి, గంగారాం, బెల్లయ్య నాయక్, జ్యోత్స్న రెడ్డి, ఉజ్మా షాకీర్, నాగరిగారి ప్రీతం, నూతి శ్రీకాంత్ గౌడ్, షేక్ సోహైల్, మెట్టు సాయికుమార్, అన్వేశ్‌రెడ్డి, సిరాజ్ అమీన్ ఖాన్. (ఈ కమిటీ ఎక్స్ అఫీషియో సభ్యులుగా పార్టీ అధికార ప్రతినిధులను నియమించారు.)
6. కమ్యూనికేషన్స్ కమిటీ: జెట్టి కుసుమకుమార్ (చైర్మన్), మదన్మోహన్రావు (వైస్‌చైర్మన్), ఎం.ఎ.ఫహీమ్, అనిరుద్‌రెడ్డి, ఫిరోజ్‌ఖాన్, జైపాల్ వడ్డెర, అవెజొద్దీన్, గాలి బాలాజీ, కొప్పుల ప్రవీణ్.
7. ట్రైనింగ్ కమిటీ: పొన్నం ప్రభాకర్ (చైర్మన్), పవన్ మల్లాది (కన్వీనర్), గోపిశెట్టి నిరంజన్, సయ్యద్ అజ్మతుల్లా, కోట నీలిమ, పూజల హరికృష్ణ, డాక్టర్. రవిబాబు, ఎం. లింగాజి, కోల్కొండ సంతోశ్, శ్రవణ్‌రావు, ఊట్ల వరప్రసాద్, వెంకటరమణ, మమతానాగిరెడ్డి, సాగరికారావు, రిషికేశ్రెడ్డి, కొత్త సీతారాములు, ఎం.ఎ.బాసిత్.
8. స్ట్రాటజీ కమిటీ: కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు (చైర్మన్), కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, జంగయ్య యాదవ్, సింగాపురం ఇందిర, నరేశ్ జాదవ్, పాల్వాయి స్రవంతి, కోటింరెడ్డి వినయ్‌రెడ్డి, ఈర్లపల్లి శంకర్, ఆడం సంతోశ్, ఆమీర్జావెద్, జి.వి.రామకృష్ణ, లోకేశ్ యాదవ్, రాములు యాదవ్.

# భట్టి ప్రతి అడుగూ కాంగ్రెస్ విజయానికి దోహదం

**పీపుల్స్ మార్చ్ డైరీ' ఆవిష్కరణ సభలో మాణిక్రావ్ ఠాక్రే**
**కాంగ్రెస్ను అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ అంకితం: భట్టి**



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): పీపుల్స్‌మార్చ్ పేరుతో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలోని ప్రతి అడుగు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్రావ్ ఠాక్రే అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకునేందుకే భట్టి ప్రజాక్షేత్రంలోకి వెళ్లారని అభినందించారు. ప్రజల సమస్యలను విని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని పేదలకు చేయబోయే మేలుపై భరోసా కల్పించగలిగారని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ తిరుమలగిరి సురేందర్ రచించిన 'పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర'డైరీని శనివారం గాంధీభవన్లో జరిగిన కార్యక్రమంలో ఠాక్రే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండుటెండలను కూడా లెక్క చేయకుండా 110 రోజుల పాటు భట్టి పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని చెప్పారు. ఇంతటి సాహసోపేతమైన పాదయాత్రను తెలంగాణలో ఏ రాజకీయ పార్టీ నాయకుడు ఇంతకుముందు చేయలేదన్నారు.

**ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కోసమే: భట్టి**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా ఎన్ని కష్టాలు, ఒడిదుడుకులు ఎదురైనా తన యాత్రను కొనసాగించానని చెప్పారు. ఏఐసీసీ ఆదేశాలతో చేపట్టిన ఈ యాత్రను ఠాక్రే, రోహిత్చౌదరి, వీహెచ్, పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్కుమార్రెడ్డి, ప్రేమ్సాగర్రావు, శ్రీధర్బాబు తదితరులు అన్నీ తామై నడిపించారని, నడిచింది తానే అయినా పాదయాత్ర విజయవంతం వెనుక ఆ నాయకులతో పాటు లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఉందన్నారు. తన యాత్రకు పీపుల్స్‌మార్చ్ అనే పేరు పెట్టింది ప్రజాయుద్ధనౌక గద్దర్ అని, యాత్రలో పాల్గొని ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ గద్దర్ ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు.

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా విజయం సాధించి అధికారంలోకి వస్తుందని, పార్టీ విజయం కోసం తపనతో పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తిస్తామని, గౌరవించుకుంటామని భరోసా ఇచ్చారు. ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్బాబు, పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ప్రసంగించిన ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్చౌదరి, కాంగ్రెస్ పార్టీ నేతలు చిన్నారెడ్డి, బలరాంనాయక్, సిరిసిల్ల రాజయ్య, చల్లా నర్సింహారెడ్డి, రోహిణ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాదయాత్ర డైరీని రచించిన సీనియర్ జర్నలిస్టు సురేందర్ను పలువురు అభినందించారు.

# బాబు అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

నాహక్కులు ఎందుకు ఉల్లంఘిస్తున్నారని ప్రశ్నించారు. నేను తప్పు చేస్తే నడిరోడ్డులో ఉరేయండి అని అన్నారు. ఏ చట్టప్రకారం నన్ను అరెస్టు చేస్తారు చంద్రబాబు ప్రశ్నించారు. ప్రాథమిక ఆధారాలు లేకుండా ఎలా అదుపులోకి తీసుకుంటారని గట్టిగానే ప్రశ్నించారు. అయితే హైకోర్టుకు ప్రాథమిక ఆధారాలు ఇచ్చామని పోలీసులు తెలిపారు. మరోవైపు చంద్రబాబు తరపున న్యాయవాదులు పోలీసులతో వాదింఆరు. ఆధారాలు చూపించాలని అడిగారు. రిమాండ్ రిపోర్టులో అన్నీ ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఎఫ్ఐఆర్ ఇస్తామన్నారు. అయితే ప్రాథమిక ఆధారాలు చూపించాల్సిందేనని న్యాయవాదులు పట్టుబట్టారు. సూపర్‌వైజర్ ఆఫీసర్ రావాల్సిన అధికారం ఏముందని చంద్రబాబు పోలీసులను ప్రశ్నించారు. మరోవైపు మీడియాను పోలీసులు దూరంగా పంపించివేశారు. పోలీసులతో న్యాయవాదులు చర్చించారు. అరెస్టు పత్రాలను వారు పరిశీలించారు. అయితే కొన్ని గంటల్లో అన్ని పత్రాలు ఇస్తామని పోలీసులు తెలిపారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేదని న్యాయవాదులు ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ పేరు లేకుండా ఎలా అరెస్టు చేస్తారని ఈ సందర్భంగా టీడీపీ అధినేత పోలీసులను ప్రశ్నించారు. తనని అరెస్టు చేసే ముందు ఆ పత్రాలను ఇవ్వాలని అన్నారు. అయితే అరెస్టు చేశాక తగిన పత్రాలు ఇస్తామని పోలీసులు పేర్కొన్నారు. దేని గురించి అరెస్టు చేస్తారనే అడిగే హక్కు సామాన్యులకు కూడా ఉందని చంద్రబాబు అన్నారు. అరెస్టు నోటీసులు ఇచ్చామని పోలీసులు చెబుతున్నారు. డీకే బసు కేసు ప్రకారం వ్యవహరించామని పోలీసులు చెబుతున్నారు. 24 గంటల్లో అరెస్టుకు కారణాలతో కూడిన పత్రాలు ఇస్తామని పోలీసులు చెప్పారు. అంతకు ముందు చంద్రబాబు బస చేసిన ఆర్.కె.ఫంక్షన్ హాల్ వద్ద తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేస్తారని పుకార్లు రావడంతో నంద్యాల, కర్నూలు జిల్లాల ముఖ్యనాయకులు చంద్రబాబు బసచేసిన నంద్యాల ఆర్‌కె ఫంక్షన్‌హాలుకు చేరుకున్నారు. ఇటీవల ఆయనకు ఐటి నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో తనను అరెస్టు చేసే అవకాశం ఉందని చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. శుక్రవారం నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబు బహిరంగసభ అనంతరం ఆరెకె ఫంక్షన్‌హాలులో బసచేస్తున్నారు. ఈ వార్త తెలిసిన నాయకులు, మీడియా ప్రతినిదులు అంతా అక్కడే ఉన్నారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, టీడీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల ముఖ్య నాయకులు వచ్చారు. తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో అరెస్టు చేస్తారనే సమాచారం వచ్చిందని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మ్లలెల రాజశేఖర్‌గౌడ్ మీడియా తో మాట్లాడు తూ చెప్పారు. మానాయకుడిని అరెస్టు చేస్తే ఊరుకోమని తామంతా అడ్డుకుంటామని ఆయన తెలిపారు. అవినీతిపరుడైన వైఎస్.జగన్‌ను అరెస్టు చేస్తే అడ్డుకున్నారని మా నాయకుడిని అరెస్టు చేస్తే తామెలా ఊరుకుంటామని అన్నారు.

## న్యాయం గెలుస్తుంది.. చట్టాన్ని గౌరవిద్దాం: బాబు

అమరావతి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): ఉద్రిక్త పరిస్థితుల మధ్య టీడీపీ అధినేత చంద్రబాబును నంద్యాల నుంచి విజయవాడ తీసుకొస్తున్నారు. ఈక్రమంలో దారి పొడవునా టీడీపీ కార్యకర్తలు చంద్రబాబు కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ఈక్రమంలో మంగళగిరి సమీపంలో జాతీయ రహదారిపై టీడీపీ శ్రేణులు టైర్లు తగులబెట్టి నిరసన తెలిపారు. దీంతో కాజ టోల్‌గేట్ వద్ద చంద్రబాబు కాన్వాయ్ నిలిచిపోయింది. పోలీసుల లాఠీ ఛార్జిని లెక్క చేయకుండా కార్యకర్తలు పెద్ద ఎత్తున మోహరించారు. ఈక్రమంలో చంద్రబాబు జోక్యం చేసుకుని కార్యకర్తలకు సర్దిచెప్పారు. సంయమనం పాటించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. న్యాయం గెలుస్తుంది.. చట్టాన్ని గౌరవిద్దామని కార్యకర్తలను కోరారు. చంద్రబాబు విజ్ఞప్తి చేయడంతో కార్యకర్తలు వెనక్కి తగ్గారు. దీంతో వాహన శ్రేణి ముందుకు కదిలింది. గుంటూరు నుంచి వేలాది మంది టీడీపీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలు, కార్లలో చంద్రబాబు కాన్వాయ్‌ను అనుసరిస్తున్నారు. అంతకు ముందు చిలకలూరిపేట వద్ద జాతీయ రహదారిపై టీడీపీ నేతల రాస్తారోకోతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో వేలాదిగా ప్రజలు తరలిరాగా.. జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున మహిళలు బైఠాయించారు. దీంతో చంద్రబాబును తరలిస్తున్న వాహన శ్రేణి అరగంట పాటు నిలిచిపోయింది.



# ప్రజల నీటి కష్టాలు తీర్చే ఎత్తిపోతల

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల.. ప్రజలు పడిన కష్టాలను తీర్చే గొప్ప ప్రాజెక్టు ఇది అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ నెల 16వ తేదీన నిర్వహించే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సచివాలయంలో మంత్రి కేటీఆర్.. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, వివిధ శాఖల అధిపతులు, పూర్వ జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఒకనాడు వలసలతో పడావుపడ్డ పాలమూరు జిల్లాను పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పచ్చగా చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఏటా లక్షల మంది పాలమూరు ప్రజలు వలస పోయే పరిస్థితి ఉండేది. కానీ నేడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే స్థాయి ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా పాలమూరుతో పాటు రంగారెడ్డి జిల్లా భూములకు సైతం నీళ్లు అందిస్తామన్నారు. గోదావరి బేసిన్‌లో కాళేశ్వరం, కృష్ణా బేసిన్‌లో పాలమూరురంగారెడ్డి లాంటి గొప్ప ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం కట్టిందని కేటీఆర్ తెలిపారు. సీతారామ ప్రాజెక్టు కూడా పూర్తి అయితే తెలంగాణ సాగునీటి రంగంలో ప్రాజెక్టులు సంతృప్త స్థాయిలో పూర్తి అవుతాయన్నారు. కేసీఆర్ నాయకత్వంలో కట్టిన ప్రాజెక్టులను చూస్తుంటే.. కేవలం తెలంగాణ బిడ్డగానే కాకుండా భారతదేశ పౌరుడిగా కూడా గర్వంగా ఉందన్నారు. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ ఆలోచనల మేరకు రూపుదిద్దుకున్న గొప్ప ప్రాజెక్టు ఇది అని కేటీఆర్ స్పష్టం చేశారు. పాలమూరు ఎత్తిపోతల అనేక అడ్డంకులను దాటుకుని కేసీఆర్ పట్టుదలతో పూర్తయిన ప్రాజెక్టు ఇది అని మంత్రి తెలిపారు. రైతుల పొలాలకు సాగునీటితో పాటు, రాజధాని ప్రజల తాగునీటి అవసరాలు, పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరాను కూడా ఈ ప్రాజెక్టు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఇంత గొప్ప సందర్భాన్ని గొప్పగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు యొక్క విశిష్టతను ప్రజలకు తెలియజేసేలా గొప్పగా సంబరాలు చేసుకోవాలని సూచించారు. కనీసం లక్షన్నర మంది రైతులతో ప్రారంభోత్సవం సభ ఉంటుందని కేటీఆర్ తెలిపారు.

## గ్లోబల్ సిటీగా హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): డబ్బా బిల్డింగులే కాదు.. అట్రాక్టివ్‌గా కూడా నిర్మాణాలు జరగాలని ఐటీ మంత్రి కేటీఆర్ సూచించారు. హైదరాబాద్లో పెరుగుతున్న భూముల ధరలు, అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని కేటీఆర్ అన్నారు. ఏ నగరమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం మొత్తం మీద పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సమతూకం చేస్తున్నారు. హైదరాబాద్ హైటెక్స్లో ఏర్పాటు చేసిన టైమ్స్ ఆఫ్ ఇండియా, టైమ్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్పో-2023ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సాగునీరు, తాగునీరు, వ్యవసాయ రంగం, పరిశ్రమలు, విద్యుత్ వంటి అన్ని రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. తెలంగాణ రాకముందు ఏడు వేల మెగావాట్ల విద్యుత్ ఉండేదని, పవర్ హాలిడేలతో పరిశ్రమలకు సెలవులు ఇచ్చేవారన్నారు. జిరాక్స్ సెంటర్ నడపడానికి కూడా కరెంటు లేదన్నారు. కానీ, నేడు రాష్ట్రంలో 26 వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది. గతంలో హైదరాబాద్ నగరంలో నిత్యం తాగునీటి సమస్య ఉండేదని, సీఎం కేసీఆర్ దార్శనికతతో కృష్ణా, గోదావరి నదుల నుంచి వందల కిలోమీటర్ల మేర నీటిని తీసుకొచ్చి నగరవాసులకు తాగునీరు అందించడం జరిగిందన్నారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల ద్వారా 10శాతం తాగునీరు అందిస్తున్నామని వెల్లడించారు. భవిష్యత్తులో హైదరాబాద్లో తాగునీటికి కొరత ఉండదని స్పష్టం చేశారు.

# బ్లూ రెవల్యూషన్ మత్స్యకారులకు ఆర్థిక చేయూత

- నేడు మంత్రి హరీష్‌రావు చొరవతో గుర్తింపు కార్డులు
- 52 వేల చేప పిల్లలను సిద్దిపేట చింతల్ చెరువులో విడుదల చేయనున్న మంత్రులు



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారులకు ఆత్మగౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని నింపుతూ ఆర్థిక చేయూతనందిస్తూ తొలిసారిగా గుర్తింపు కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుంది. రాష్ట్ర అవసరాల కోసం




చేపలు దిగుమతి స్థాయి నుండి నేడు చేపలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు నీటితో కళకళలాడగా నూతన రిజర్వాయర్ల నిర్మాణం, చెరువులను ప్రాజెక్టులకు అనుసంధానించడం వల్ల చేపల పెంపకం పెరిగింది. అంతేకాకుండా ప్రభుత్వం ఉచితంగా వదిలి, తిరిగి వాటిని అమ్ముకునేందుకు గంగపుత్ర, ముదిరాజ్ సోదరులకు అవకాశం కల్పించింది. గడిచిన ఏడు సంవత్సరాలలో 17 కోట్ల 43 లక్షల చేప పిల్లలను 1643 సాగునీటి చెరువులు, కుంటల్లో వదిలారు. మరో 52 వేల చేప పిల్లలను చింతల్ చెరువులో నేడు మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్ యాదవ్ వదలనున్నారు. సీఎం కేసీఆర్ మత్స్యకారులకు ఆర్థిక చేయూతనందించేందుకు బ్లూ రెవల్యూషన్ తీసుకువచ్చారు. సిద్దిపేట జిల్లాలో 329 సొసైటీలు, 24 వేల మంది సభ్యులుండగా నేడు 7200 మందికి గుర్తింపు కార్డులు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా సిద్దిపేట జిల్లాలో మత్స్యకారుల గుర్తింపు కార్డులతో కొత్త కార్యక్రమానికి నాంది పలుకనుంది.

## వినూత్నంగా నిరసన తెలిపిన సమగ్రశిక్ష ఉద్యోగులు

- సీఎం చిత్రపటం వద్ద భజన కార్యక్రమం



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలుగా తాము పని చేస్తున్నా విస్మరిస్తుందని తొమ్మిది రోజుల నుండి నిరసన తెలపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం వినూత్నంగా నిరసన తెలిపారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి భజన కార్యక్రమాలు, పూజలు చేసి మమ్మల్ని కరుణించి వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ పిఆర్‌టియు సిద్దిపేట జిల్లా నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో భాగంగా సమగ్ర శిక్షలో గత 15 సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల మంది ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, వీరిని విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ఈనెల 11 వరకు తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించకపోతే 11వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలిపారు.

## గౌడన్నల ఆత్మగౌరవ ప్రతీక

- రాష్ట్రానికే ఆదర్శంగా సిద్దిపేట ఫంక్షన్ హాల్
- నేడు ప్రారంభించనున్న మంత్రులు



సిద్దిపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ ప్రతినిధి: రాష్ట్రంలోనే మోడల్‌గా నిర్మించిన గౌడ శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ గౌడన్నల ఆత్మగౌరవ ప్రతీకగా నిలువనుంది. మంత్రి హరీష్‌రావు కృషితో రూ. 6 కోట్లతో సకల సౌకర్యాలతో కన్వెన్షన్ హాల్‌ను తలపించేలా అధునాతన హంగులతో రాష్ట్రంలోనే తొలి ఫంక్షన్ హాల్‌ను నేడు మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు, ఎమ్మెల్యే వివేక్ గౌడ్ తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. ఎంతో ప్రమాదకరమైన వృత్తి గీతా కార్మికుల వృత్తి. అలాంటి వృత్తిలో కష్టనష్టాలను ఓర్చుకుంటూ వృత్తినే పరమావధిగా భావించి నేడు గ్రామగ్రామాన గౌడన్నలు ఉపాధిని పొందుతున్నారు. గౌడన్నలకు ఆర్థిక చేయూతనందించేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువచ్చింది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన రేణుకా ఎల్లమ్మ ఆలయ సమీపంలో అధునాతన హంగులతో ఫంక్షన్ హాల్‌ను నిర్మించి గౌడ కులస్తుల్లో ఆత్మగౌరవాన్ని నింపింది ప్రభుత్వం. ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణంతో గౌడన్నలకు ఆర్థిక చేయూత అందనుంది.

## ప్రజాకవి కాళోజీ నారాయణరావుకు ఘన నివాళి

- మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి



గజ్వేల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: ప్రజాకవి కాళోజీ నారాయణరావుఉకు మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి ఘన నివాళి అర్పించారు. కోళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజాకవి అని, ఉద్యమ సమయంలో వారి కవితలు ప్రజల్లోకి వెళ్లాయని, తద్వారా తెలంగాణ ఉద్యమం మరింత బలోపేతం అయిందని, వారిని తెలంగాణ సమాజం మరువదన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రజలకు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జకీయుద్దీన్, మున్సిపల్ కమీషనర్ విద్యాధర్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, బబ్బూరి రంజిత గౌడ్, తలకొక్కుల భాగ్యలక్ష్మి, దుర్గా ప్రసాద్, పంబాల అర్చన, శివకుమార్, బొగ్గు చందు, బాలమణి శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదకు ఎల్‌ఓసి అందించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి

తొగుట, సెప్టెంబర్ 09, మనం న్యూస్: తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మిద్దె ప్రతాప్‌కు ఇటీవల మెదడుకు సంబంధించిన ఆపరేషన్ జరగగా, ప్రతాప్‌ది అత్యంత పేద కుటుంబం కావడంతో ఆయన కుటుంబానికి సహాయం అందించాలని మండల యువజన నాయకులు బండారు రమేష్ గౌడ్ మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఎంపి ప్రభాకర్‌రెడ్డి వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ. 2.60 లక్షల ఎల్‌ఓసి లెటర్‌ను మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్, ఎల్‌ఓసి పథకాలు నిరుపేదలకు వరం లాంటివని, నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రతాప్ కుటుంబ సభ్యులు ఎంపి ప్రభాకర్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బండారు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- క్రీడలతో మానసిక శారీరక వికాసం
- ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక స్థానం కల్పిస్తుందని, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు క్రీడాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ధారుఢ్యంతోపాటు ఆత్మస్థైర్యం పెంపొందుతుందన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్రీడల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యంతోపాటు స్నేహ సంబంధాలను పెంపొదిస్తాయని, ఇలాంటి టోర్నమెంట్‌లు గ్రామాలకు మండల కేంద్రాలకే పరిమితం కాకుండా విస్తరించడం వల్ల మట్టిలో మాణిక్యాల్లాంటి క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. పోటీల్లో గెలిచిన వారు పొంగిపోకుండా, ఓడిన వారు కుంగి పోకుండా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి మంచి పేరు సంపాదించాలన్నారు. అనంతరం జగదేవ్‌పూర్ వార్డు సభ్యులు మచ్చ గణేష్ జన్మదినం సందర్భంగా ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వార్డు సభ్యులు గణేష్‌కు శాలువాతో సత్కరించి ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, తెరాస మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్‌లు బుద్ధ మహేందర్, కొంపల్లి కరుణాకర్, వార్డు సభ్యుల మండల ఫోరం అధ్యక్షులు బుద్ధ చిన్న సత్యం, కొంపల్లి మహేష్, గణేష్, నాయకులు వెంకట్‌రెడ్డి, బాల్‌రాజు, హరి ప్రసాద్‌రెడ్డి, బాల్‌నర్సయ్య, బాలకృష్ణ, అలీమ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పివిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బియ్యం అందజేత



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: బాధిత కుటుంబాలకు టిపిసిసి ఉపాధ్యక్షులు డా. పన్యాల శ్రవణ్‌కుమార్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క బాలవెంకన్న అన్నారు. శనివారం దుబ్బాక మండలం హసన్‌మీరాపూర్, దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ గ్రామాలకు చెందిన పంజా చంద్రయ్య, కంతి గంగయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలకు పివిఆర్ ట్రస్టు ద్వార పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఇక్కడి ప్రజలను ఆదుకునేందుకు ఆయన ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో గున్నాల సాయికృష్ణ, సంజీవరెడ్డి, బాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పాలనలోనే బిసిలకు తగిన ప్రాధాన్యత



కొండపాక, సెప్టెంబర్ 09, మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ పాలనలో బిసిలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి అన్ని విధాలుగా బిసి కులాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలం రాయవరంలో శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం బిసిల నినాదం ఎత్తుకుంటున్నారని, ఇది సరైనది కాదన్నారు. బిసిలలో అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యత తెలంగాణ ప్రభుత్వంలోనే దక్కిందన్నారు. రాయవరం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడిన బిసి సంఘం నాయకుడు నారాయణను ఆయన పరామర్శించారు. అదేవిధంగా ప్రభుత్వం బిసి బంధు ద్వారా బిసి వర్గానికి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. బిసిబంధు అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారందరికీ బిసిబంధు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమానికి బిఆర్ఎస్ పెద్దపీట

- బిసిబంధు పథకం నిరంతర ప్రక్రియ
- అర్హులైన వారందరికీ పథకం వర్తింపు
- 287 మంది లబ్ధిదారులకు బిసిబంధు చెక్కుల పంపిణీ
- మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి



దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: సబ్బండ వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున దుబ్బాక పట్టణంలోని సాయిబాలాజీ గార్డెన్‌లో జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా శర్మతో కలిసి దుబ్బాక నియోజకవర్గానికి సంబందించిన 287 లబ్ధిదారులకు బిసిబంధు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు చేయూతనందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బిసిబంధు పథకాన్ని ప్రవేశపెట్టి లక్ష రూపాయలను అందించడం గొప్ప విషయమన్నారు. బిసిబంధు పథకం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి బిసిబంధు వర్తిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, అందరినీ ఆదుకోవాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. నేడు దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, కేంద్ర ప్రభుత్వం వరిధాన్యాన్ని కొనకున్నా రైతాంగాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చి ఈ రాష్ట్ర ప్రభుత్వం పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిందన్నారు. బిసిబంధు పథకం ప్రవేశపెడితే కొంతమంది ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకొని అవహేళన చేస్తున్నారని, వారికి పేద ప్రజల సంక్షేమం పట్టదన్నారు. ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు ఎంతో మంది చెప్తారని, ప్రజలెవరూ వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో మరోమారు సీఎం కేసీఆర్ సారథ్యంలో గులాబీ జెండా ఎగురవేయడం తథ్యమన్నారు. అనంతరం అక్బర్‌పేట భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామ గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు, రఘోత్తంపల్లి గ్రామంలో మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షల ప్రొసీడింగ్ కాపీని ఎంపి ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జెడ్పిటిసి కడతల రవిందర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఆయా మండలాల జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌లో చేరిన బీజేపి నాయకులు

అక్బర్‌పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామ సర్పంచ్ పుటగారి శంకర్‌తోపాటు మరో పది మంది బీజేపి కార్యకర్తలు బీజేపి పార్టీకి రాజీనామా చేసి ఎంపి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంపి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## బిసిబంధు పథకం పక్కదారి పడుతుంది

- తొగుట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జక్కని అశోక్‌బాబు



తొగుట, సెప్టెంబర్ 09, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసిబంధు దుబ్బాక నియోజకవర్గంలో పక్కదారి పడుతుందని తొగుట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు క్కని అశోక్ బాబు విమర్శించారు. తొగుట మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాటాల్డుతూ అధికార పార్టీ నాయకులకే ఈ పథకం వర్తింపజేశారని, అర్హులకు కాకుండా అధికార పార్టీ కార్యకర్తలే ఈ పథకం అందించి అసలైన పేద ప్రజలను పక్కన పెట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతమైతే కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగరి నర్సింలు, నియోజకవర్గ అధ్యక్షులు చిక్కుడు బాలమల్లు, కో ఆపరేటివ్ డైరెక్టర్ ఎన్నం మహిపాల్‌రెడ్డి, మల్లేశం గౌడ్, నర్సింలు, దామోదర్, అఖిల్, అన్సార్, విఠల్ పాల్గొన్నారు.

# సామాజిక పరివర్తన యాత్రను జయప్రదం చేయండి

- సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు



దుబ్బాక, సెప్టెంబర్ 09, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గ పరి.దిలో పది రోజుల పాటు నిర్వహించే సామాజిక పరివర్తన యాత్రను విజ యవంతం చేయాలని సీనియర్ జర్నలిస్టు, అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అ సోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆస శ్రీరాములు కోరారు. సమాజం లో 85 శాతం ఉన్న జనాభాలో రాజ్యాంగ హక్కులు అధికారాలు, బాధ్య తలను యువతను సామాజిక చైతన్యం చేయడం కోసమే ఈ పరివర్తన యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యము, రాజ్యాంగం అంటే ఎన్నికలు ఒకటే కాదని, అధికారులు, రకరకాల ప్రభుత్వ విభాగ అధికారుల పనితీ రు, ప్రజల భాగస్వామ్యం, జీవన విధానం తెలియజేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 ఏండ్లు గడుస్తున్నా మ నలో విద్య లేకపోవడం వల్ల చైతన్యం లేక మనకున్న అవకాశాలను మన మే తెలుసుకోలేకపోతున్నామన్నారు. అనాదిగా వస్తున్న ఆచారాలను నేటి కీ పీడిత వర్గాల ప్రజలు ఆచరిస్తున్నా రని, నేటికీ మహిళలకు సరైన హక్కులు , అధికారాలు లేవని, ఇంకా మూఢనమ్మకాల్లోనే మనం మగ్గుతున్నామన్నారు. విద్యలేక, సరైన ఉపాధి లేక, నివసించడానికి ఇల్లు లేక అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న వారిని చైతన్యం చేయడమే ఈ యాత్ర ఉద్దేశ్యమన్నారు. ప్రజా సంఘాల మేధావులు, ఉ పాధ్యాయులు, ఉద్యోగులు, విద్యావంతులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప రివర్తన యాత్ర సెప్టెంబర్ 10 ఆదివారం నుండి సెప్టెంబర్ 19 వరకు కొనసాగుతుందన్నారు.

## ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రికి అమూల్య



కొండపాక, సెప్టెంబర్ 09, మనం న్యూస్: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న అమూల్య కోసం మంత్రి హరీష్‌రావు సూచన మేరకు దుద్దెడ గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్, మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆసుపత్రి డైరెక్టర్ జయలతతో మాట్లాడి అమూల్యకు అత్యాధునిక వైద్యం అందించడం కోసం మాట్లాడారు. ఇందుకు వెంటనే స్పందించిన ఆసుపత్రి డైరెక్టర్ జయలత మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు అమూల్యకు మెరుగైన వైద్యం అందించడం కోసం పూర్తి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందుకు అనుభవజ్ఞులైన వైద్యులతో అమూల్యకు వైద్యం అందిస్తామని ఆమె తెలిపారు.

# సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ పదిలం

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

వరంగల్, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం పదిలంగా ఉంటదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16 వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో వారు పర్యటించారు. పలు కాలనీలలో కాలినడకన తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో రూ 3 కోట్ల 83 లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టపోయిన 590 రైతులకు గాను 50 లక్షల రూపాయల విలువైన నష్టపరిహారం చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం పదిలంగా ఉంటదని, అమలుకు నోచుకోని హామీలు కేసీఆర్ ఇవ్వరని, పేద ప్రజలకు అక్కరకొచ్చే పనులే చేస్తారని చెప్పారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, 24 గంటల ఉచిత విద్యుత్తు, కుల వత్తులకు ప్రోత్సాహం, సాగునీరు, సకాలంలో ఎరువులు ఇలా ఏ పథకాన్ని చూసినా కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి అమలు చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కన్నా గొప్పగా చేస్తామని మభ్యపెట్టే హామీలతో వస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అభివద్ధి ఎందుకు చేయలేదని, ఇప్పుడు చేస్తామంటే ఎలా నమ్ముతామని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన రూ 200 పింఛన్‌ను రూ 2 వేలకు పెంచింది కేసీఆర్ అని, కాంగ్రెస్ ఇప్పుడు రూ 4 వేలు ఇస్తామంటే ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రూ.4 వేల పింఛన్ ఇచ్చి ఇక్కడ ప్రజలను ఓట్లు అడగాలని సూచించారు. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలని రైతును మళ్లీ గోసపెట్టే కార్యక్రమానికి తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివద్ధిపై విషం చిమ్మే బీజేపీ నాయకులు ముందుగా తాము పాలిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు ఎందుకు అమలు కావడం లేదో సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీల మోసపు మాటలు నమ్మి ప్రజలు ఆగం కావొద్దని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పునరుద్ఘాటించారు. తెలంగాణ సాధించిన నాయకుడు, ప్రజల కష్టాలు తెలిసిన నేత సీఎం కేసీఆర్ కావడం మనం చేసుకున్న అదష్టమని అన్నారు. సిఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివద్ధి చేసుకున్నాము. మరొక్కసారి దీవించి అవకాశం కల్పిస్తే మరింత అభివద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుంకరి మనీషా శివకుమార్, ఆకులపల్లి మనోహర్, గద్దె బాబు,మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, మండల రైతుబంధు కన్వీనర్ వీరాటి లింగారెడ్డి, సొసైటీ చైర్మన్లు దొంగల రమేష్, రడం శ్రీధర్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ కొమ్ముల కిషోర్, నాయకులు గంగుల రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పోగుల సంజీవ, మాజీ ఎంపిటిసి పిట్టల రజిత రాజు, మాడిశెట్టి స్వరూప రాజయ్య, గాదె బాబు, నాసం మల్లేశం, బోల్లం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.







## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నెక్కొండ, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నర్సంపేట నియోజకవర్గంలోని ఎంతోమంది ఆకర్షితులై గులాబీ గూటికి చేరడం జరుగుతుంది, కేసిఆర్ సర్కారు తోనే అభివద్ధి సాధ్యమవుతుందని జనం బలంగా నమ్ముతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ నమ్మకంతోనే నెక్కొండ దేవుని తండా గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన వాంకుడొత్ భద్రు, తిరుపతి, యాకన్న, వెంకన్న, రాము, శ్రీను, మోహన్, గన్యి, మూడు రమేష్, గుగులోత్ యాకుబ్, సభావత్ మల్లన్న, వాంకుడొత్ యాకుబ్, బానోత్ సందీప్, సంతోష్‌లతో పాటు పలువురు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. అదేవిధంగా వీరితో పాటు దీక్షకుంట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎండి అక్రమ్ పాషా, కోర మల్లయ్య, తోట రాజ్ కుమార్, తోట రణధీర్, ఎస్కె రఫియా, చీర దేవకి లతో పలువురు బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చని ఎమ్మెల్యే

- రాబోయే ఎన్నికలలో గెలిచేది బిజెపి పార్టీ



పరకాల, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : పరకాల బిజెపి రూరల్ కార్యాలయంలో రూరల్ అధ్యక్షుడు పుట్ట రవీందర్ ఆధ్వర్యంలో శనివారం రోజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, కచం గురు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ చందర్ రెడ్డి, సంతోష్ కుమార్‌లు మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే మూడోసారి నిలబడిన అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని నెరవేర్చకుండా ఏవిధంగా ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రశ్నించారు. గెలిచిన వెంటనే నిరుద్యోగులకు 3016 రూపాయల నిరుద్యోగ భతి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చకపోవడం సిగ్గుచేటని అన్నారు. దళిత బంధు, బిసి బంధు, గహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే అనుచరులకే ఇస్తున్నాడని నిజమైన లబ్ధిదాలకు ఇవ్వడంలేదని ఎద్దేవ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను తెలంగాణ సంక్షేమ పథకాలకు మళ్ళించాడని కేంద్ర ప్రభుత్వం బొమ్మ పెట్టకుండా మొత్తం తానే చేశాడని కేసీఆర్ చేయడం విడ్డూరమని అన్నారు. పరకాల నియోజకవర్గం, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని బిజెపి ప్రభుత్వం వస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేందర్ రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి, పరకాల రూరల్ మండల ఇంచార్జి ఎర్రం రామన్న, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల దేవరాజు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కట్టగాని శ్రీకాంత్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వీరస్వామి గౌడ్, జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కాసగాని రాజకుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు కాసాగాని సాయికుమార్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశమిస్తే ఘన్‌పూర్‌లో గెలుస్తా

- టికెట్ కోసం అధిష్టానాన్ని కోరా
- ప్రొఫెసర్ గాదే దయాకర్



స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆకాశం కల్పిస్తే స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గము నుండి శాసన సభకు పోటీ చేస్తానని ప్రొఫెసర్ గాదే దయాకర్ అన్నారు. స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీసుకొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన నేను ఉన్నత చదువులు చదివానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా పనిచేశానని కాంగ్రెస్ పార్టీలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని ఆయన అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేను నియోజకవర్గ ప్రజలకు నాకు పరిచయాలు ఉన్నాయని నేను ఈ ప్రాంత వాడినైనా అని గతంలో కూడా ఇక్కడ అనేక ఎన్నికలలో పనిచేశానని ఈసారి కూడా తప్పకుండా అధిష్టానం నన్ను గుర్తిస్తుందని నమ్మకం నాకున్నదని వారన్నారు. టికెట్ వచ్చినా రాకున్నా కాంగ్రెస్ పార్టీలో ఉండి ఈ ప్రాంత ప్రజల కోసం పని చేస్తానని తప్పకుండా మీయొక్క నియోజకవర్గంలో నా వంతు సహకారాలు అందిస్తానని ప్రజలు ఆదరిస్తే తప్పకుండా ఇక్కడి నాయకత్వం నన్ను గెలిపిస్తుందని మిగతా పార్టీలలో ఉన్నటువంటి వ్యక్తుల కంటే ఎక్కువగా ఉన్నత చదువులు చదివానని డాక్టరేట్ పట్టా పొందానని వారన్నారు. ఆగస్టు 24 వ తేదీన హైదరాబాదులోని గాంధీభవన్లో టికెట్ కోసం పేరున మో గదు చేశానని అధిష్టానం పరిశీలనలో నాకే వస్తే అప్పుడు ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతానని కాంగ్రెస్ పార్టీ తోటే నేను ఉంటానని ఇతర పార్టీల నాయకులు పిలిచి టిక్కెట్ ఇచ్చినా కూడా నేను వెళ్ళనని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గుర్రం తిమోతిఇతర నాయకుడు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సేవలు అద్భుతమైనవి

- సమాజ హితులు పాత్రికేయులు
- వాసవి వనిత గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం
- జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ జమున



జనగామ, సెప్టెంబర్ 09, మనం ప్రతినిధి : నిజాన్ని నిర్భయంగా వెలికి తీసి ప్రజల శ్రేయస్సు కోరే జర్నలిస్టుల సేవలు అద్భుతమైనవని సమాజంలో అన్ని వర్గాల హితం కోరే వారు పాత్రికేయులని, వారిని గౌరవించడం అభినందనీయం అని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున అన్నారు. వాసవి వనితా గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం బానాపురం ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సన్మానోత్సవంలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్లబ్ అధ్యక్షురాలు డా మాధంశెట్టి వరూధిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనగామ పట్టనానికి చెందిన 25 మంది పాత్రికేయులను సన్మానించారు. వాసవి వనితా గ్రేటర్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కార్యక్రమ వ్యాఖ్యాత, విస్తరణ అధికారి డా గంగిశెట్టి ప్రమోద్ కుమార్ వివరించారు. సన్మాన గ్రహీతల పక్షాన స్పందించిన సీనియర్ జర్నలిస్టు కన్న పరశురాములు మాట్లాడుతూ వాసవి వనితా గ్రేటర్ క్లబ్ సభ్యుల సేవానిరతిని అభినందించారు. సేవా కార్యక్రమాలతో పాటు ఆచరించే కార్యక్రమాలలో భాగంగా పాత్రికేయుల సేవలను గుర్తిస్తు వారిని ప్రోత్సహించడం మీ ఔదార్యానికి నిదర్శనమని అన్నారు. పాత్రికేయులు సమాజ హితం కోరే విధంగా పనిచేసే వారిని సమాజం గుర్తిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి అనుజ, పుర ప్రముఖులు, పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, మర్యాల అశోక్, నగబంది రవీందర్, బేజుగం బిక్షపతి, పడకంటి రవీందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కృషితోనే జనగామ అభివృద్ధి

- ఈనెల 15న వైద్య విద్యార్థుల తరగతుల ప్రారంభం
- మూడు నియోజకవర్గాల ప్రజలు భారీగా తరలి రావాలి
- జనగామలో హాట్రిక్ సాధించడం ఖాయం



జనగామ, సెప్టెంబర్ 09, మనం ప్రతినిధి : గత 60 సంవత్సరాలుగా చీకటిలో మగ్గుతున్న జనగామ ప్రాంతం కెసిఆర్ కషి తోనే అభివద్ధి చెందిందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివద్ధి మాదిరిగానే దేశాన్ని అభివద్ధి చేసేందుకు ముందడుగు వేస్తున్న కేసీఆర్ ను వెన్నుతట్టి ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్ర ఆకతిని ఎలా బాగు చేసుకున్నామో దేశ ఆకతిని కూడా అలా బాగు చేసేందుకు కేసిఆర్ నిరంతరం కషి చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు చేరాయని దీంతో తెలంగాణ ప్రాంతం మరింత అభివద్ధి చెందిందని చెప్పవచ్చని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా నిర్మాణం చేపట్టుకుంటున్న ఏడు వైద్య కళాశాలలో ఈ నెల 15 న హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు చేతుల మీదుగా వైద్య విద్యార్థుల తరగతులు ప్రారంభించనున్నారని అన్నారు. జనగామ వైద్య కళాశాల తరగతులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ప్రారంభం కానున్నాయని అన్నారు. ఇందుకుగా జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రజలు ప్రజాప్రతినిధులు నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

### లిజనగామలో హాట్రిక్ సాధించడం కాయంలి

ఎవరు ఎన్ని కుయుక్తులు పలికిన ఎవరెన్ని ఎత్తుగడలు వేసినా జనగామ శాసనసభ స్థానం ముత్తిరెడ్డిదేనని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు . గత కొన్ని రోజులుగా జనగామ టిక్కెట్టు కోసం ఇద్దరు ఎమ్మెల్సీలు పోటాపోటీగా నేను వస్తున్నానంటే నేను వస్తున్నానని చెప్పుకోవడం కాదని అధిష్టానం నిర్ణయం మేరకు అందరం కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఎమ్మెల్యే అరూరి ఆర్థిక సహాయం



పర్వతగిరి, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన గొల్లపల్లి మహేందర్ కుమార్తె గొల్లపల్లి అశ్వితశ్రీకి అగర్తలలోని ఎన్ఐటి లో సీటు సాధించింది. అయితే కళాశాల ఫీజు చెల్లించేందుకు తగిన ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దష్టికి వచ్చిన వెంటనే స్పందించిన అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్, అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా కళాశాల ఫీజుని మిత్తం 32 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విద్యార్థిని తండ్రికి ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో అందజేశారు.

## పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దొంతి



చెన్నారావుపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలం తిమ్మరాయినిపహాడ్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఏటుకూరి బాలజోజి సోదరుడు ఏటుకూరి అర్లయ్య అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న ఏఐసీసీ సభ్యుడు నర్సంపేట మాజీ శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి వారి స్వగహానికి చేరుకొని మతుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ సిద్దేన రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏటుకూరి జయరాజ్, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు బండి హరీష్, జోర్నెస్, పాపారావు, బుర్రి మోహన్, దాసరి కిషోర్, రషీద్, నిజాం, మంద విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అధికారులు



వరంగల్, సెప్టెంబర్ 09, మనం ప్రతినిధి : ప్రజా కవి పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు 109 వ జయంతి సందర్భంగా కాళోజీ జంక్షన్ నందు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ నగర పోలీసు కమీషనర్ ఏవి రంగనాథ్, వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, మున్సిపల్ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీ వత్స, అశ్విని తానాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కాళోజి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళి



నర్సంపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళులర్పిస్తూ, తెలంగాణ సమాజం కొరకు వారు చేసిన త్యాగ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కాళోజీ కొనియాడబడ్డాడు, అతనొక రాజకీయ, సాంఘిక చైతన్యాల సమాహారం, కవిత్వం వ్రాసిన ప్రజాకవి, హక్కులడిగిన ప్రజల మనిషి, ఉద్యమం నడిపిన ప్రజావాది, మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజీ అని అన్నారు. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, అతనొక స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమాన్నే ఊపిరిగా బ్రతికిన మహనీయుడు ''జయె కాళోజి.'' ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటునియోజకవర్గనాయకులు,ఇతరప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే టికెట్‌కు తీగల భరత్ గౌడ్ దరఖాస్తు



హసన్‌పర్తి, సెప్టెంబరు 09, మనం న్యూస్ : తెలంగాణలో అతి త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల దశ్య హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కోసం హనుమకొండ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ శనివారం హైదరాబాద్ లోని బిజెపి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తీగల భరత్ గౌడు మాట్లాడుతూ హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే టికెట్ కోసం అసెంబ్లీ పరిధిలోని అన్ని మండలాల బిజెపి నాయకుల, కార్యకర్తల సహకారంతో బీసీ సామాజిక వర్గం నుండి హుస్నాబాద్ అసెంబ్లీ స్థానానికి హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షులు రావు పద్మ ఆశీస్సులతో ఈరోజు రాజధానిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. తీగల భరత్ గౌడు విద్యార్థి దశ నుండి ఏబీవీపీలో చురుగ్గా పాల్గొని పలు సమస్యలపై పని చేశారు. అనేకమంది విద్యార్థుల ఫీజుల సమస్యలపై తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు . 2013లో బీసీ రక్షణ సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా పని చేశారు. 2015లో తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికై గౌడల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేసినట్లు తెలిపారు. సామాజిక స్పహ కలిగిన వ్యక్తిగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అషు సిల్క్స్‌ను ప్రారంభించిన టాలీవుడ్ నటి దక్షా నాగర్కర్

- సంప్రదాయం, సౌందర్యానికి వేదికైన అషు సిల్క్స్ ప్రారంభోత్సవ వేడుక



ఎల్బీనగర్, సెప్టెంబర్ 09, (మనం న్యూస్): నగరంలోని ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీ వేదికగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అషు సిల్క్స్ ఎంపోరియం'ను ప్రముఖ సినీతార దక్ష నాగర్కర్ (రావణాసురుడు, బంగార్రాజు, జాంబీ రెడ్డి సినిమాల ఫేమ్) శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథి దక్ష నగార్కర్ మాట్లాడుతూ సమ్మోహన పరిచే భారతీయ వస్త్ర కళ, హస్తకళలకు నిలయమైన అషు సిల్క్స్ ఎంపోరియం ప్రారంభోత్సవంలో భాగమవ్వడం థ్రిల్లింగ్గా ఉందని తెలిపారు. ఇందులోని కలెక్షన్ సంప్రదాయ-ఆధునికతల సోయగాల కలయికతో నేటి తరం ఫ్యాషన్ ప్రియుల వైవిధ్యమైన అభిరుచులకు అనుగుణంగా ఉన్నాయన్నారు. అషు సిలక్స్ ఎంపోరియం ప్రొప్రైటర్ ఉమా దేవి మాట్లాడుతూ స్వచ్ఛమైన పట్టు చీరలు, కంచి పట్టు చీరలు, పెళ్లి చీరలు, లైట్ వెయిట్ పట్టు చీరలు తదితర వెరైటీలకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. నాణ్యత, మన్నికలతో వినియోగదారులకు మంచి సేవలు అందించడానికి తామే స్వయంగా స్వంత మగ్గాలు వినియోగిస్తున్నామని అన్నారు.

## ఘనంగా డివిజన్ మాజీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



ఎల్బీనగర్, సెప్టెంబర్ 09, (మనం న్యూస్): ఆర్కే పురం డివిజ న్ బిఆర్ఎస్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు వాజిద్ పటేల్ జన్మదిన వేడుకలు కార్య కర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వాజిద్ పటేల్ మాట్లాడుతూ ప్రజా జీవితంలో ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటానని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం నుండి మంత్రి స బితాఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. సబిత గెలుపుకై కృషి చేస్తామని తెలిపారు. గతంలో ఎన్న డూ లేని విధంగా మంత్రి కృషితో డివిజన్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.ఈ కార్య క్రమంలో రహీం, అక్బర్, ప్రవీణ్ కుమార్,ఇర్ఫాన్, అంజద్, ఖాజ, కమర్, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ల అందజేత



ఎల్బీనగర్, సెప్టెంబర్ 09, (మనం న్యూస్): సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ట్రేస్ అవుట్ చేసి 10 సెల్ ఫోన్‌లు శనివారము క్రైమ్ టీం సిబ్బంది ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవస్థల వనస్థలిగా డివిజన్

- ఎల్‌బి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి



ఎల్బీనగర్, సెప్టెంబర్ 09, (మనం న్యూస్): వనస్థలిపురం డివిజన్ అవస్థల వనస్థలిగా తయారైందని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగావనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య కాలనీలో జంగయ్య విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. కృష్ణా నగర్, శక్తి నగర్, వెంకటరమణ కాలనీ, శ్రీనివాసపురం కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి మరియు రెడ్ ట్యాంక్ ఏరియా మరియు ప్రశాంత్ నగర్,అభ్యుదయ నగర్, ఎస్ఎఫ్ఐ కాలనీ మీదుగా జాంగిర్ నగర్ వరకు పాదయాత్ర చేపట్టనున్నారు....ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియం మినీ రవీంద్ర భారతిగా మారుస్తానన్న సుధీర్ రెడ్డి హామీ నేటికీ ఆచరణ సాధ్యం కాలేదన్నారు. వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో అదనపు అంతస్తు నిర్మించి లిఫ్ట్ సౌకర్యం కల్పించి రోగులకు మెరుగైన సేవలందించాల్సింది పోయి  సరిపోను వైద్య సిబ్బంది లేకపోయినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గుంటి జంగయ్య కాలనీలో డ్రైనేజీ సమస్యలు ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ దగాకోరు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి సరైన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని, ప్రతి సమస్యలను పరిష్కరించుకుందామని ప్రజలకు తెలిపారు....ఈ కార్యక్రమంలో గుంటి జంగయ్య కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మహిళా నాయకులు భాను, రాణి, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రిగా ఉండి సేవ చేస్తా

- ఎమ్మెల్యేగా పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించండి
- గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి
- తాండూర్‌లో ఘనంగా సన్మాన సభ పెద్ద ఎత్తున ర్యాలీ

తాండూరు, సెప్టెంబర్ 9, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గానికి మంత్రిగా ఉండి సేవ చేస్తానని మరో మారు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర నూతన భూగర్భ గనుల, పౌర సంబంధిత శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పదవిగా చేపట్టిన తర్వాత మొదటిసారిగా తాండూరు పట్టణానికి వస్తున్న మంత్రి మహేందర్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగత ర్యాలీని ఏర్పాటు చేశారు.శనివారం పట్టణంలోని విల్యమున్ చౌరస్తా నుండి తాండూరు రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగింది ఈ ర్యాలీలో మంత్రి మహేందర్ రెడ్డితో పాటు ఎంపీ రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యకర్తలు నాయకులు బాణాసంచా పేలుస్తూ గజమాలతో సన్మాన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అనంతరం మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సేవ చేయడానికి గతంలో కూడా మంత్రి పదవి ఇచ్చారని ఇప్పుడు కూడా మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం సేవ చేస్తానని అన్నారు.



రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మరోమారు పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. అలాగే ఎంపీ రంజిత్ రెడ్డిని కూడా గెలిపించి తాండూరు ప్రాంత అభివృద్ధిని మరింతగా జరుపుకోవాలని అన్నారు. లక్ష మెజారిటీతో గెలవాలి..ఎమ్మెల్యే నా చిన్ననాటి నుంచి కలలుగన్న కలలను తాండూరు ప్రాంత వాసులు నెరవేర్చారని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. తాండూరు రాజకీయాలను రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారి తీసిన విషయంలో ఎంపీ రంజిత్ రెడ్డి కీలక పాత్ర అని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తాండూరు నుంచి లక్ష మెజార్టీతో గెలిచి సీఎం కేసీఆర్ కు కానుక ఇవ్వాలని అన్నారు సినిమా డైలాగ్స్ కొట్టిన నేతలు స్వాగత ర్యాలీ అనంతరం ఎంపీ రంజిత్ రెడ్డి మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్



రాజు గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీశైలం రెడ్డి మాట్లాడుతూ సినిమా డైలాగులు కొట్టారు. బాహుబలి సినిమాలో ఉన్న కట్టప్ప పాత్ర ఎంపీ రంజిత్ రెడ్డి అని అన్నారు. ఇప్పుడు ఇలా కలవడంతో ప్రతిపక్షాలకు నిద్ర పట్టదు అని సంపాదించారు మరోవైపు ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కట్టప్ప కాదు శ్రీకృష్ణుడుగా నేను అన్నట్లు మాట్లాడారు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బ్యాలెట్ బాక్సులు బద్దలయ్యేలా భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అప్పు, సీనియర్ నాయకులు కర్ణం పురుషోత్తం రావు, శ్రీనివాస చారి, సిద్రాల శీను, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ ఎరుకల సంఘం నూతన కమిటీ ఎన్నిక



దౌల్తాబాద్, సెప్టెంబర్ ,09 (మనం న్యూస్) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎరుకల సంఘం మండల స్థాయి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది .ఈ సమావేశానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి నర్సింలు ఆధ్వర్యంలో ఎన్నిక చేయడం జరిగింది .ఈ కమిటీలో దౌల్తాబాద్ మండల ఎరుకల సంఘం అధ్యక్షునిగా దేశాయిపల్లి బాలరాజ్, ఉపాధ్యక్షులుగా దేవర్ పసల్ వాద్ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, సంయుక్త కార్యదర్శిగా చంద్రప్ప, పకిరప్ప, కోశాధి కారి వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా శేఖర్, ముఖ్య సలహాదారులుగా ఎంకమ్మ, లక్ష్మమ్మ, రామప్ప, కిష్టప్ప, ఎల్లప్ప, ఎగ్జిక్యూటివ్ కమిటీగా 25 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దోరేపల్లి కృష్ణయ్య మద్దూరు మండలం నుండి పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు రాగిరి నరసింహులు మాట్లాడుతూ ఎరుకుల సంఘం



2003లో 40 సంఘాలను ఏర్పాటు చేసుకొని సమానత్వం సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం పోరాటం చేయడం జరిగింది. ఈ సంఘాలు చేసుకోవడం వల్ల మాజీ ఎంపీ విట్టల్ రావు ఆధ్వర్యంలో మహబూబ్నగర్లో ఏకలవ్య కాలనీ కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈరోజు ఏకలవ్య విగ్రహా ఆవిష్కరణ మహబూబ్నగర్లో జరుగుతుంది. ఈ ఒక్క ముఖ్య మీటింగ్ సమావేశం ఉద్దేశం ఏంటంటే మన యొక్క ఎరుకల జాతి యొక్క సమస్యల పట్ల మాట్లాడుకుని ఒకరికొకరం చర్చించుకుని మాట్లాడితే మన సమస్యలు ముందుకు వస్తాయి. ఎస్టి జాతికి చెందిన ఐదు జాతులలో ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను లంబాడి జాతులు మాత్రమే అందుకుంటున్నాయి. మిగతా జాతులు ఏకంగా లేకపోవడంతో నష్టపోతున్నారని వారు అన్నారు.

## మర్పల్లిలో బిఆర్ఎస్‌ని తిరుగులేని రాజకియ శక్తిగా మారుస్తాం

- మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జడ్పీటిసీ మధుకర్



మర్పల్లి సెప్టెంబర్ 09 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలానికి చెందిన భారీగా తరలి వెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బారాసా, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నివాసంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించరు ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మీరు ఆశీర్వదిస్తే మండలానికి మరింత అభివృధి చేసే విధంగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జడ్పీటిసీ మధుకర్ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి మర్పల్లి టౌన్ అధ్యక్షులు గఫ్ఫార్, ఏ ఎం సి డైరక్టర్ గౌస్, మర్పల్లి ఉపసర్పంచ్ రాజు పార్టీ ఉపాధ్యక్షులు డి ఆశోక్ సినియర్ నాయకులు ఖజ రచయ్య సలీమ్ పైల్మాన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీలకు సన్మానం

- బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



బషీరాబాద్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: బషీరాబాద్ మండలం నుంచి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు జి. రంజిత్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూర్ నియోజకవర్గం ప్రజల ఘన సన్మాన కార్యక్రమానికి బషీరాబాద్ మండలం నుండి జీవన్గి కాశీంపూర్ దామర్ చెడ్ మైల్వర్ కొర్విచెడ్, నవల్గా మంతటి రెడ్డిఘనపూర్ నీళ్ళపల్లి జలాల్పూర్ వివిధ గ్రామాల తాండాల నుంచి ఆటోలల్లా బైకులపై తుఫాన్లలో భారీ ఎత్తున యువకులు సన్మాన సభకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా పంచాయతీ కార్యదర్శులు

- వికారాబాద్ జిల్లాలో నియామక పత్రాలు అందజేసిన మంత్రి పట్టం మహేందర్ రెడ్డి
- 309 మంది పంచాయతీ సెక్రెటరీలకు పూర్తి కాలపు ఉద్యోగులుగా నియామక పత్రాలు పంపిణీ



వికారాబాద్, సెప్టెంబర్ 09, మనం ప్రతినిధి: జిల్లాలో నాలుగు సంవత్సరాల శిక్షణకాలం పూర్తి చేసుకున్న 309 మంది పంచాయతీ సెక్రెటరీలకు పూర్తి కాలపు ఉద్యోగులుగా నియామక పత్రాలను రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రం పాలనా సౌలభ్యం కోసం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. పంచాయతీల ఏర్పాటుతో పాటు కార్యనిర్వాక ఉద్యోగుల నియామకం కోసం కొత్తగా 9 వేలకు పైన పంచాయతీ కార్యదర్శుల నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న 5 వేల 721 మంది పంచాయతీ కార్యదర్శులలో నేడు 5 వేల 38 మందికి పూర్తి కాలపు ఉద్యోగులుగా నియామక పత్రాలు జారీ చేస్తున్నామని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో 429 మందిలో 309 మంది జూనియర్ పం



చాయతీ సెక్రటరీలకులకు పూర్తి కాలపు ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు.నియామక పత్రాలు అందుకున్న పంచాయతీ కార్యదర్శులకు మంత్రి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినారు. విధి నిర్వహణలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని మహేందర్ రెడ్డి సూచించారు. అంతకు ముందు జిల్లాకు నూతనంగా మంజూరైన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఉప కార్యనిర్వాక ఇంజనీరింగ్ కార్యాలయంను మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన ఉద్యమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పటి ప్రజల బాధలను అర్థం చేసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ఉత్తమంగా అందించిన సేవలకు ప్రతిఫలంగా ఈరోజు గ్రామ కార్యదర్శులకు రెగ్యులరైస్ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రజల కోసం తపనపడే ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. రెగ్యులర్ అయిన వారందరికీ ప్రభుత్వ నిబంధనలు మేరకు అన్ని సదుపాయాలు లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజీత్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, మహేష్ రెడ్డి, రోహిత్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు శుభ్రత పటేల్,జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్ అనంతరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, ఈ ఈ పి ఆర్ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి పాల్గొన్నారు.

# గతంలో జరిగిన గొడవలన్నీ మర్చిపోతాం..!

- అక్రమ ఇసుక రవాణా కట్టడికి చర్యలు
- మైన్స్ నిధుల వినియోగంపై దృష్టి
- తాండూరుకు మెడికల్ కాలేజీ సాధనకు కృషి
- సమాచార, గనుల భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి

తాండూరు, సెప్టెంబర్ 09, మనం న్యూస్: గతంలో జరిగిన గొడవలన్నీ మరిచిపోయి పార్టీ కోసం పనిచేస్తామని తెలంగాణ రాష్ట్ర సమాచార, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మొదటి సారి తాండూరుకు వచ్చిన మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డిలు మీడియాతో సమావేశం అయ్యారు. పట్టణంలోని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో వారు మీడియాతో మాట్లాడారు. తాండూరు నియోజకవర్గంలో గతంలో పైలెట్ రోహిత్ రెడ్డితో చిన్నచిన్న గొడవలు జరిగాయని, అవన్నీ అన్నదమ్ముల గొడవల్లా మరిచిపోయి పార్టీ కోసం పనిచేస్తామన్నారు. రెండో సారి మంత్రిగా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ కు మూడోసారి విజయం వరించేలా కలిసి పనిచేస్తామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ఎక్కడైనా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో పాటు మైన్స్ నిధుల వినియోగంపై దృష్టిసారిస్తామన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజీ అందించిన



సీఎం కేసీఆర్‌తో చర్చించి తాండూరులో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మహేందర్ రెడ్డి, రోహిత్ రెడ్డిల కలయికతో బీఆర్ఎస్‌లో ఏర్పడిన ప్రతిష్ఠంభన కథ సుఖాంతం అయ్యిందన్నారు. వన్స్ మోర్‌మంత్రిగా మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలు కొనసాగడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. మహేందర్ రెడ్డితో కలయిక తరువాత ప్రతిపక్షా గుండెల్లో రైలు పరుగెడుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల తరువాత పదిరెట్ల అభివృద్ధిని చేసి చూస్తామన్నారు. అనంతరం మంత్రి మహేందర్ రెడ్డిని, ఎంపీ రంజిత్ రెడ్డిని, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని పార్టీ నేతలు సన్మానించారు. మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీలు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, శ్రీశైల్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అపూ (నయూం), మార్కెట్ కమిటి చైర్మన్ విఠల్ నాయక్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని మార్గదర్శి కాలనీలో శ్రీ కృష్ణా జన్మాష్టమీ (గోకులాష్టమీ) సందర్భంగా మార్గదర్శి కాలనీ యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుమార్, రఘు, యూత్ సభ్యులు ఆదిత్య, మధు, సతీష్, లక్కీ, శివ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

- ఎల్బీనగర్, సెప్టెంబర్ 9(మనం న్యూస్)

# కోవర్టుల.... కుతంత్రాలు......?

- నమ్ముకున్నవాళ్లే జూళ్లను జూళిపిస్తున్నారా
- చుట్టు తిరుగుతున్నవారే గొతులు తీస్తున్నారా
- సొంత పార్టీలోనే మంత్రికి వ్యతిరేకపవనాలు అంటు విమర్శలు
- గుట్టుగా సాగుతున్న లోపాయికారిక వ్యవహారాలు
- ఇప్పటికే చాపకింద నీరులా అసమ్మతి వాదులు





సూర్యాపేట, సెప్టెంబర్ 09, మనం ప్రతినిధి: సూర్యాపేట నియోజకవర్గ అధికార బిఆర్ఎస్ పార్టీలో గుట్టుగా కోవర్టులు కొందరు కుతంత్రాలు సాగిస్తున్నట్లు విస్తృత స్థాయిలో ప్రచారం వినిపిస్తుంది ఈ నియోజకవర్గంలో రెండు పర్యాయాలు శాసన సభ్యుడిగా విజయం సాధించి రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి సొంత పార్టీ శ్రేణులే కొందరు కోవర్టుల అవతారం ఎత్తి చాపకింద నీరు అన్న చందంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు మంత్రి సన్నిహిత వర్గాలు ఆందోళన చెందుతున్నాయి..... మంత్రి ముఖ్య అనుచరులుగా ఉన్నవారిలో కొంతమంది వ్యతిరేక కార్యక్రమాలకు ఆద్యాం పోస్తున్నారనే ఊహాగానాలు ఆ పార్టీ వర్గీయుల నుండే వినిపిస్తు ఉండటం విశేషం...... అధికార బిఆర్ఎస్ పార్టీలో ఆది నుండి కొనసాగుతున్న ఉద్యమకారులు బిఆర్ఎస్ నాయకులు వీరి ఓవర్ యాక్షన్‌ను చూసి బిత్తర పోతున్నారు... పేటకు మంత్రి రాగానే తన వద్దనే తిరుగుతూ జపం చేస్తున్న నాయకులు కొందరు ఆయనను అబాసుపాలు చేస్తున్నారని ఉద్యమకాలం నుండి పని చేస్తున్న నాయకులు కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు....... మంత్రి జగదీష్‌రెడ్డికి అడుగులో అడుగై నడిచిన నాయకుల్లో ఒకరిద్దరికి మాత్రమే పదవులు దక్కి న్యాయం జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి..... ఇప్పుడేమో వివిధ పార్టీల నుండి వచ్చిన వలస నాయకులకు పదవులు ఇచ్చి వెంట తిప్పుకోవడం సామాన్య కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు....... అంతేకాకుండా ఆ నాయకుల ఓవర్ యాక్షన్ చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.... గతంలో ఉన్న పార్టీల్లో జిమ్మిక్కులనే ఇక్కడ కూడా ప్రదర్శిస్తుండటం చూసి పలువురు కార్యకర్తలు, నాయకులు అవాక్కు అవుతున్నారు..... ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో తిరుగుబాటు బావుట ఎగురవేసిన ఓ నాయకుడు ఈ విషయాన్ని కళ్లకు కట్టినట్టుగా ప్రస్తావించడం గమనార్హం.... ఉద్యమ కాలం నుండి స్థానికంగా అధికార పార్టీకి అండగా ఉంటు అన్ని సందర్భాలలో సహాయ సహాకారాలను అందిస్తున్న తమను సెగ్మెంట్ పార్టీ అగ్రనాయకత్వం చులనగా చూడటం ఎంతవరకు సబబమని ఆరోపిస్తు, నిజమైన ఉద్యమకారులనాటి అనుచరులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తమలో తామే నలిగి పోతు మౌనంగా ఉంటున్నారు....... అంతేకాకుండా నాన్‌లోకల్ నాయకులు పట్టణంలో జరిగే కార్యక్రమంలో ప్రత్యక్షమవడం పలు సందర్భాలలో మంత్రి దృష్టికి తీసుకోచ్చేందుకు ప్రయత్నించిన లాభంలేకుండా పోయిందని, కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు...... దీంతో పాటు పట్టణంలో కీలకంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కొంతమంది మంత్రికి చెప్పుకోలేక తమలోతామే మదనపడుతున్నారు..... ఒకవేళ మంత్రి చెంతకు ఈ తతంగాన్ని తీసుకెళితే ఎక్కడ కన్నెర్ర చేస్తారోనని సాహసించడంలేదు..... సూర్యాపేట నియోజకవర్గాన్ని వందల కోట్లతో అభివృద్ధి చేసిన పనులను.... ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారే అపవాదు సామాన్య కార్యకర్తల నుండి వినపడుతుంది...... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మంత్రి వద్ద నున్న కోటరి నాయకులలో ఎవరు పక్కలో బల్లెంలా మారనున్నారో వేచి చూడాల్సిందే మరి...... ఇదంతా ఒకెత్తైతే గతంలో పదవులను ఆశించి పెద్ద ఎత్తున డబ్బును ఖర్చు చేసిన వారికి పదవులు రాకపోవడంతో తీవ్ర నిరాశతో కొట్టుమిట్టాడుతున్న విషయం తెలిసిందే..... జరుగనున్న ఎన్నిక ల్లో వారి దారి ఎటు అనే ప్రశ్న మంత్రి వ్యతిరేక వర్గం నుండివినిపిస్తుంది.

## స్వాతి ఆర్తో కేర్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి ఆర్తో మరియు యాక్సిడెంట్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నప్పుడు ఆ ప్రాంతానికి రకరకాల ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేట్ సెక్టార్ కూడా విస్తరిస్తుందని, నేడు అటువంటి అద్భుత స్థాయిలో హుజూర్‌నగర్ ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సదుపాయాలు ఉండటం చాలా మంచిదని, ప్రాణాలు కాపాడే అతి విలువైన సమయంలోనే ఆసుపత్రికి చేరుకవాల్సిన ఉంటుందని అందుబాటులో ఉంటే ప్రాణాలు కాపాడుకోగలుగుతామన్నారు. ఆసుపత్రి యాజమాన్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, రోగులని బాధితులని ప్రేమతో, ఓపికతో చూడాలని, వైద్య ఖర్చులు కూడా పేదవారు సైతం చికిత్స చేయించుకునేలా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో డా. అనంత్‌శేఖర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.

## తీర్మాణాలు లేకుండా బిల్లులు ఎలా చేస్తారు

- అవినీతి అధికారులైన ఎంపీడీవో, సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయాలి
- ఎంపీపీ గూడెపు శ్రీనివాస్



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: మండలప్రజా పరిషత్ కార్యాలయంలో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరైన నిధులకు సంబంధించి పనుల తీర్మాణాలు లేకుండా బిల్లులు ఎలా చేస్తారని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీడీవో శాంతకుమారి, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి సహ ఉద్యోగుల నుండి, కాంట్రాక్టర్ల నుండి, కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని, సహచర ఉద్యోగస్తుల వేతనాల బిల్లులు చేయాలన్న లంచం ఇవ్వాల్సిందే అని స్వయంగా బాధితులు తనకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. వారిపై చేస్తున్న ఆరోపణలకు నాదగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని ఇదేమిటని వారిని అడిగితే ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తనపై దుష్ప్రచారం చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇప్పటికే వీరిపై జిల్లా కలెక్టర్‌కు, పంచాయితీ అధికారికి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశామన్నారు. బీసీ వర్గంలో అట్టడుగు కులానికి చెందిన తనకు కార్యాలయంలో కనీస మర్యాద ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని అంతేకాకుండా కొంతమంది ఎంపీటీసీలు అవినీతి అధికారులకు వత్తాసు పలుకుతూ తనపై అవిశ్వాస తీర్మాణానికి తెరలేపారన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకే అందాలని అవినీతికి పాల్పడుతున్న అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు.

## నేటి నుండి హుజూర్‌నగర్‌లో ముత్యాలమ్మజాతర

- తెలంగాణలోనే అతిపెద్ద జాతరగా గుర్తింపు
- నేడు పెద్ద ముత్యాలమ్మ, రేపు చిన్న ముత్యాలమ్మ
- 14న కనకదుర్గమ్మతల్లి జాతర

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద జాతరగా హుజూర్‌నగర్‌లోజరిగే ముత్యాలమ్మ జాతరకు పేరుంది. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నిర్వహించనున్న ముత్యాలమ్మ జాతరలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 3రోజుల పాటు ప్రభబండ్లు కట్టి సాంప్రదాయపద్ధతిలో మొక్కులు, మహిళల బోనాలు చెల్లించుకుంటారు. నేడు ఆదివారం 6వ వార్డు పరిధిలోని సుందరయ్యనగర్‌లో ఉన్న





పెద్ద ముత్యాలమ్మ, రేపు సోమవారం 15వ వార్డులో ఉన్న చిన్న ముత్యా లమ్మ తల్లికి, 14న గురువారం 10వ వార్డులో ఉన్న కనకదుర్గమ్మ తల్లి జాతర నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇప్పటికే పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. జాతరలో భక్తులు అమ్మవార్లకు కోళ్లు, మేకలను బలివ్వడం, మహిళలు, యువతులు సాంప్రదాయ పద్దతిలో బోనాలు చెల్లింపులు, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలపై రంగురంగుల ప్రభలను విద్యుత్ ధీపాలతో అలంకరించి డీజే చప్పుల్ల నృత్యాలతో అత్యంత వైభవంగా జరు పుకుంటారు. జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు... ముత్యాలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయాల వద్ద పోలీసు శాఖ సహకారంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకోవ డానికి క్యూ లైన్‌లు, పార్కింగ్ సౌకర్యం, ప్రభ బండ్లు రావాడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. డిఎస్పీ ప్రకాష్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐల తో నాటు 300ల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిం చనున్నట్లు సీఐ రామలింగారెడ్డి తెలిపారు.

## లోక్ అదాలత్‌ల ద్వారా సత్వర న్యాయం

- సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్




హుజూర్‌నగర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: లోక్ ఆదాలత్‌లలో కేసులు రాజీ పడడం ద్వారా కక్షిదారులు సత్వర న్యాయాన్ని పొందవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ తెలిపారు. శనివారం కోర్టులో జరిగిన జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి సీనియర్ సివిల్‌జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, జూనియర్ సివిల్‌జడ్జి మారుతి ప్రసాద్‌లు మాట్లాడుతూ... దశాబ్దాల కాలం పాటు కోర్టు చుట్టూ తిరిగిన లభించని ఉపశమనం లోక్ ఆదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం మూలంగా కొన్ని నిమిషాల వ్యవధిలోనే 100శాతం ఉపశమనం పొందవచ్చునన్నారు. లోక్ ఆదాలత్‌లో జారీ కాబడిన అవార్డు అంతిమమైనదని దానిపై అప్పీల్‌కు వెళ్ళే అవకాశం లేదన్నారు. దావా కోర్టులో దాఖలు చేసే సమయంలో కక్షిదారులు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజును లోక్ ఆదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా తిరిగి పొందవచ్చునన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని లోక్‌ఆదాలత్ ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చునన్నారు. క్షణికావేశానికి లోనై నేరాలకు పాల్పడి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థిక, మానసిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కక్షిదారులు క్షణికావేశాన్ని ఆదుపులో ఉంచుకోవాలని, ప్రతి చిన్న విషయానికి కోర్టులను అశ్రయించడం ద్వారా కోర్టులపై పెండింగ్ కేసుల పెనుభారం మోపినట్లు ఉందన్నారు. చిన్నచిన్న విషయాలను గ్రామస్థాయిలో పెద్దమనుషుల మధ్య వర్థిత్వం ద్వారా రాజీ చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ ఆదాలత్‌లో గత రెండు సంవత్సరాల క్రితం విడిపోయిన భార్యభర్తలు తిరిగి ఒకటైనారు. క్రిమినల్ కేసులు 2882, సివిల్ కేసులు 01 కక్షిదారులు రాజీపడగా కేసులను కొట్టి వేశారు. బ్యాంక్ కేసులలో రూ. 55,600లు బ్యాంక్ చెల్లించే విధంగా అంగీకరించారు. అనంతరం హుజూర్‌నగర్ కోర్టు న్యాయవాదుల సహకారంతో లోక్ ఆదాలత్‌కు వచ్చిన కక్షిదారులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జడ్జిలు ప్రారంభించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లోక్‌ఆదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాస్‌రావు, కుక్కడపు బాలకష్ణ, కమతం నాగార్జున, షేక్. సైదాహుస్సేన్, సీఐ రామలింగారెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు పరిధిలోని 7 పోలీసుస్టేషనల ఎస్ఐలు, న్యాయశాఖ, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 09, (మనం న్యూస్): రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందాచారి అన్నారు. శనివారం జాజిరెడ్డి గూడెం మండలం కొమ్మాల గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొమ్మాల, కాసర్లపహాడ్ గ్రామాలకు చెందిన 150మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు దళితబంధు,గృహలక్ష్మీ, బీసీ బంధులలాంటి పథకాలతో నిర్బంద చేరికలు చేర్చుకుంటున్నారన్నారు. ఇటీవల పంట నష్టం పోయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే రుణమాఫి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, సర్పంచ్ గుయ్యాని బాబు, దాసరి సోమయ్య, బాకు మల్లయ్య, ఎల్లంల కొమిరెల్లి, దిర్శనపు యాదయ్య, రత్నం లక్ష్మాజీ, సంతోష్, బైరబోయిన మహారాజు, మందడి పూర్ణచంద్రారెడ్డి, రామవత్ శేఖర్, నర్సింగ కృష్ణమూర్తి, బింగి కృష్ణమూర్తి, నరేష్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## అయిల్‌ఫామ్ సాగును రైతులు సద్వినియోగం చేసుకోవాలి



జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 09, (మనం న్యూస్)ః రైతులు అయిల్ ఫామ్ సాగును సద్వినియోగం చేసుకోవాలని పతాంజలి పుడ్స్‌లిమిటెడ్ ఆయిల్‌ఫామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామంలో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని పతాంజలి పుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌ఫామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిల్ ఫామ్ తోటల సాగు చేసి నెలనెలా ఆదాయం పొందవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను ఉపయోగించుకొని రైతులు ఆయిల్‌ఫామ్ తోగలు సాగు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సామ అభిషేక్‌రెడ్డి, ఈపిసి మహేంద్ర, డ్రిప్ కంపెనీ ప్రతినిధి పసల సైదులు, యాదగిరి, సోమయ్య, వెంకన్న, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు అరెస్టుకు నిరసనగా సిఎం జగన్ దిష్టిబొమ్మ దహనం



సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసనగా పట్టణంలోని వాణిజ్య భవన్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను సూర్యాపేట జిల్లా ఇంచార్జ్, నియోజకవర్గ నాయకులు నాతాల రామ్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రధాన ప్రతిపక్ష నాయకులు, 40 ఏళ్ల సూదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తిని అర్ధరాత్రి అందరు నిద్రిస్తున్న సమయంలో అరెస్టు చేయడం హేయమైన చర్యఅని, దీనిని టిడిపి నాయకులు, కార్యకర్తలు మాత్రమే కాకుండా యావత్తు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైన మాజీ సిఎం నారా చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ధరావత్ వెంకన్న, నాగయ్య, కారింగుల సైదమ్మ, వెంకన్న, లింగయ్య, వీరాచారి, లింగయ్య, యాదగిరి, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి యురియా కొరత రానివ్వొద్దు

సూర్యాపేట, సెప్టెంబర్ 09, మనం ప్రతినిధి: జిల్లాకు అవసరమైన యూరియాకు సంబంధించి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చేసేందుకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డితో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ చర్చించి, కావాల్సిన వెయ్యి మెట్రిక్ టన్నుల యురియాను కేటాయించినట్లు కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గత కొన్నిరోజులుగా జిల్లా వ్యాప్తంగా రైతులకు కావాల్సిన యూరియా కొరత ఏర్పడటంతో కలెక్టర్ విషయం తెలుసుకుని, మంత్రి జగదీష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రైతులు పడుతున్న ఇక్కట్లను తెలుసుకున్న మంత్రి వెంటనే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వారికి ఏలాంటి సమస్యలు తలెత్తకుండా చేసేందుకు కావాల్సిన యూరియాను జిల్లాకు కేటాయించేలా తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచాలని వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు.

## మెట్ల నిర్మాణం పరిశీలన



తిరుమలగిరి, సెప్టెంబర్ 09, మనం న్యూస్: పట్టణంలోని గుట్టపైనున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ఆంజనేయ స్వామి ఆలయం వరకు పాదాచారులు వెళ్లేందుకు వీలుగా మెట్ల నిర్మాణా పనులను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యుదవ సంఘం నాయకులు వెంకన్న, రమే ష్, సాంబయ్య, వీరేష్, నాయకులు కొమ్మడి కిషోర్‌రెడ్డి, ముఖేష్, మధు, సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి



హుజూర్‌నగర్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: ఈనెల 18–22 వరకు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ అన్నారు. పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు శనివారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.... బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజులలోనే మాదిగ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ పెట్టి ఆమోదిస్తామని అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు దాటిన నేటికి అమలు చేయలేదన్నారు. ఇప్పటికైన 18న జరగనున్న సమావేశాలలో మాదిగ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆమోదం తెలుపుతూ తీర్మాణం కాపీను పార్లమెంట్‌కు అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు బచ్చలకూరి ప్రసాద్, కస్తాల శ్రావన్‌కుమార్, వెంటకేశ్వర్లు, మాదాసు గోపి, బండారి వీరబాబు, ఆరికెళ సైదులు, మహేష్, నరేందర్, యాకూబ్, లక్ష్మీనారాయణ, భద్రి, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలికల గురుకులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నేరేడుచర్ల, సెప్టెంబర్ 09, మనం న్యూస్: మండల పరిధిలోని చిల్లేపల్లిలో సిటి సెంట్రల్ స్కూల్ అద్దె భవనంలో గుడుగుంట్లపాలెం బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ గురుకుల బాలికల పాఠశాలను త్వరలో రూ. 3కోట్లతో నిర్మించబోతున్నట్లు తెలిపారు. బీసీ గురుకులాలు అన్ని ప్రస్తుతం చిల్లేపల్లి కేంద్రంగానే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గురుకుల పాఠశాల అదికారులు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రసమయిని కలిసిన నాయకులు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 9, (మనం న్యూస్): మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మున్నూరుకాపు సంఘం నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మూడో సారి పోటీ చేసే అవకాశం లభించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్గునూర్ 8వ డివిజన్ మున్నూర్ కాపు సంఘం నాయకులు సల్ల రవీందర్, చిందం మల్లేశం, సల్ల కిష్టయ్య, సల్ల జితేందర్, రాజయ్య, పురంశెట్టి అనోహర్, సల్ల మహేందర్, చిందం కనుకయ్య, మహేష్, తిరుపతి, కృష్ణ, కనుక య్య, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కళాకారుడు హరిప్రసాద్ మరో అద్భుత సృష్టి



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 9, (మనం న్యూస్): సిరిసిల్లకు చెందిన కళాకారుడు వెల్ది హరిప్రసాద్ మరో అద్భుతాన్ని సృష్టించారు. భారత దేశంలో తొలిసారి ప్రతిష్టాత్మక ఎ20 సమావేశాలు దేశ రాజధాని ఢిల్లీ వేదికగా ప్రారంభమైన వేళ 20 దేశాల అధ్యక్షులకు తన చేనేత కళతో స్వాగతం పలికే విధంగా కళాఖండాన్ని సృష్టించారు. ఈ క్రమంలో 20దేశాల అధ్యక్షుల ఫొటోలతో పాటు భారత దేశ పటంలో మూడు రంగుల మధ్యలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివాదం చేస్తూ స్వాగతం పలుకుతున్న చిత్రాలతో పాటు ఇరువైపులా ఎ20 లోగో వచ్చే విధంగా రెండు మీటర్ల వస్త్రాన్ని వారం రోజులు శ్రమించి తయారుచేశారు. గతంలో ఎ20 లోగోను వస్త్రంపై నేసి ప్రధాని మంత్రికి పంపగా మన్ కి బాత్ కార్యక్రమంలో హరిప్రసాద్ విషయాన్ని ప్రధాని ప్రస్తావించడం విశేషం. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పిస్తే ప్రధాని మోడీకి స్వయంగా అందజేస్తానన్నారు.

## ప్రభుత్వ హామీలు వెంటనే నేరవేర్చాలి

- టిడిపి నియోజకవర్గ ఇంచార్జి రాంబాబు గౌడ్



వేములవాడ టౌన్, సెప్టెంబర్ 9, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి పులి రాంబాబు గౌడ్ డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ శనివారం తహసీల్దార్ మహేష్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాంబాబు గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల పంట రుణమాఫీ సకాలంలో చేయకపోవటం వలన వడ్డీ పెరిగి రైతులకు ఇబ్బందిగా ఉందని, వెంటనే రైతులకు వడ్డీతో లక్ష రూపాయలు మాఫీ చేయాలన్నారు. నిరుద్యోగులకు 3వేల16 రూపాయల నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని, నోటిఫికేషన్లు ఇచ్చి కాలయాపన చేయకుండా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. దళితులకు మూడెకరాల భూ పంపిణీ చేయాలని, దళిత బంధును ప్రతి ఇంటికి వెంటనే ఇవ్వాలని పేర్కొన్నారు. బిసి, ఎస్టీ, మైనారిటీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని నిరుపేదలకు, ఇల్లు కట్టుకొని మధ్యలో ఆగిపోయిన వారికి సైతం ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా ఎస్సీలకే ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముప్పిడి శ్రీధర్, రాష్ట్ర నాయకులు ముంజ ఉమేందర్ గౌడ్, వేములవాడ మండల అధ్యక్షులు రామస్వామి గౌడ్, మైనార్టీ నాయకులు వలీ మహమ్మద్ పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

కరీంనగర్, సెప్టెంబర్ 9, (మనం న్యూస్): స్థానిక పారమిత హెరిటేజ్ పాఠశాలలో కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులంతా నృత్యాలు, ఉపన్యాసాలు, వివిధసాంస్కృతిక కార్యక్రమాలతో పలువురిని అలరించారు. తెలంగాణ భాషా ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు వివిధ తెలుగు పండితుల వేషధారణలో వచ్చి కార్యక్రమానికి వెలుగు తెచ్చారు. విద్యార్థులచే నిర్వహించబడిన ఏకపాత్రాభినయం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, వియయం. ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, రాము, హరిప్రియ, సరిత, తెలుగు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాన పార్టీలకు 'సింహం' ముప్పు

- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ వైపు అసమ్మతుల చూపు
- ఎఐఎఫ్‌బి నేతల టచ్‌లో ప్రధాన పార్టీల నాయకులు
- సింహం గుర్తుపై పోటీకి సై





కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 9, (మనం న్యూస్): రాబోయే శాసనసభ ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలకు సింహం ముప్పు తప్పేలా లేదు. ఇంతకాలం వివిధ పార్టీల కోసం పనిచేసి ఎన్నికల బరిలో నిలిచే అవకాశం రాని నాయకులంతా ప్రస్తుతం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వైపు దృష్టి సారిస్తున్నారు. ప్రధానంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల్లోని ఆశావహులు తమకు టికెట్ రాని పక్షంలో ఎఐఎఫ్‌బి తరపున బరిలో నిలిచేందుకు యత్నాలు సాగిస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో రామగుండం నుంచి ఈ పార్టీ తరపున పోటీ చేసిన కోరుకంటి చందర్ విజయం సాధించారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఈ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడమే కాకుండా, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ క్యాడర్‌ను పెంచుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల్లో టిక్కెటు రాని పక్షంలో ఎఐఎఫ్‌బి తరపున బరిలో నిలిచేందుకు వేదికను సిద్ధం చేసుకుంటున్నారు. అధికార పక్షమైన బిఆర్ఎస్ నుంచి ఉమ్మడి జిల్లాలోని 13 నియోజకవర్గాల్లో ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. కానీ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మాత్రం సిట్టింగ్‌లకే తిరిగి అవకాశమివ్వడంతో అసమ్మతి నివురుగప్పిన నిప్పులా గుట్టుగా ఉంది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల్లో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున బరిలో నిలవాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. బిఆర్ఎస్‌లోని రామగుండం, పెద్దపల్లి, చొప్పదండి, మానకొండూరు, హుజురాబాద్, వేములవాడ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు ఇప్పటికే ఎఐఎఫ్‌బి నేతల వద్ద టికెట్ ప్రస్తావన తీసుకువచ్చినట్లు సమాచారం. అదే విధంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు సైతం సింహం గుర్తుపై పోటీ చేసేందుకు సంసిద్ధులవుతున్నట్లు తెలిసింది. ఇటీవల కాంగ్రెస్, బిజెపిలకు రాజీనామా చేసిన ముఖ్య నాయకులు సైతం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరి ఎన్నికల రంగంలో దిగేందుకు సిద్ధమవుతున్నట్లు వారి అనుచరులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే వారి అనుచరులతో సమావేశాలు కూడా నిర్వహించినట్లు తెలిసింది. ఎలాగైనా ఎన్నికల బరిలో నిలిచి సత్తా చూపించాలని ఆయా సమావేశాల సందర్భంగా నేతల అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున ప్రధాన పార్టీల అసమ్మతి నేతలు పోటీ చేసిన పక్షంలో గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపించనుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత ఎన్నికల సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని రామగుండం నియోజకవర్గంలో ఎఐఎఫ్‌బి విజయం సాధించడం, ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ క్యాడర్‌ను పెంచుకోవడం మిగతా పార్టీల విజయావకాశాలను ప్రభావితం చేస్తుందన్న వాదన వినిపిస్తుంది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఇటు ప్రజలు, అటు నాయకులను ఆకర్షిస్తోన్న ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఈ సారి జరుగనున్న ఎన్నికల్లో ఏ మేరకు ప్రభావం చూపించనుందో వేచి చూడాల్సిందే.



### బలపడనున్న ఎఐఎఫ్‌బి

ఉమ్మడి జిల్లాలోని ప్రధాన పార్టీల అసమ్మతి నేతలు ఆలిండియా పార్వర్డ్ బ్లాక్‌లో చేరిన పక్షంలో ఈ పార్టీ మరింత బలపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధుల బలమున్న ఎఐఎఫ్‌బి, ప్రధాన పార్టీల్లోని ముఖ్య నాయకుల చేరికతో మరింత ఉత్సాహంగా ఎన్నికల కదనరంగంలోకి దూకే యత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే పలు పార్టీల ముఖ్య నాయకులు, సెకండ్ క్యాడర్ పార్టీలో చేరేందుకు ప్రస్తావన తీసుకురావడం, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతుండడం ఎఐఎఫ్‌బి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఇదిలా ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి సారథ్యంలో ప్రచార కార్యక్రమాన్ని ఉధృతంగా సాగిస్తోంది. ప్రత్యేకంగా రూపొందించిన వాహనాలతో ప్రజల్లోకి వెళుతూ, పార్టీ సిద్ధాంతాలు, ఇతర పార్టీలు, ప్రభుత్వాలు చేపడుతోన్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. తమ పార్టీ క్యాడర్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలను ఎఐఎఫ్‌బిలో చేర్చుకుని ఎన్నికల సమరంలో సమర్థవంతంగా నిలిచేందుకు జోజిరెడ్డి యత్నాలు సాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాలకు చెందిన నాయకులు సైతం ఈయనను కలిసి, పార్టీ నుంచి పోటీ చేసేందుకు మార్గం సుగమం చేసుకున్నట్లు తెలిసింది.

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ జగన్ దిష్టిబొమ్మ దహనం



కరీంనగర్, సెప్టెంబర్ 9, (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గంగాధర కనుకయ్యముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్‌లో ఏపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దిష్టి బొమ్మను శనివారం దగ్ధం చేశారు. అనంతరం కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడును అర్ధరాత్రి వేళ అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. చంద్రబాబు అరెస్టు ఉద్దేశ్యపూర్వక, ఉన్మాద చర్యగా అభివర్ణించారు. దాదాపు 16 నెలలు జైలు జీవితం గడిపి, 32 కేసుల్లో ప్రధాన ముద్దాయిగా ఉన్న జగన్‌కు ముఖ్యమంత్రిగా ఉండే అర్హత లేదని, వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడును తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో తెలుగు రాష్ట్రాల్లో టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మచ్చలేని మనిషని, ఆయన మీద బురద జలడమే లక్ష్యంగా లేనిపోని అక్రమ కేసులు పెట్టి జగన్మోహన్ రెడ్డి అరెస్టు చేయించారన్నారు. 40 కేసులలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన అవినీతి కప్పిపుచ్చుకోవడానికే చంద్రబాబుపై కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. సంబంధం లేని విషయంలో కేసు నమోదు చేయడం, ఎఫ్ఐఆర్‌లో పేరు లేని చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయించడం జగన్ ప్రభుత్వ తీరుకు అద్దం పడుతోందన్నారు. వాస్తవాలను తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే జగన్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమన్నారు. చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల వెంకటయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం,పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్, పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రవెల్లి రవీందర్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి వినీత్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సాయిల్ల రాజమల్లయ్య, ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సదానందం, వాణిజ్య సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఎలిమిళ్ళ కిషన్, పట్టణ అధ్యక్షులు రొడ్డ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి హయాగ్రీవాచారి, సీనియర్ నాయకులు రొడ్డ శ్రీనివాస్, లక్ష్మణరావు, మేకల రాజ మల్లయ్య, తుంగ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితం ప్రజా సేవకే అంకితం

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్...





గోదావరిఖని, నవంబర్ 9, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గ ప్రజల సేవకు తన జీవితాన్ని అంకితం చేశానని, తన చివరి శ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం స్థానిక 37వ డివిజన్‌లోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రజా అంకిత యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1993 సంవత్సరం నుండి విద్యార్థి దశ మొదలుకుని రాజకీయాల్లో అడుగుపెట్టినట్లు, సీఎం కేసీఆర్ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో కొప్పుల ఈశ్వర్ శిష్యరికంలో అలుపెరుగని పోరాటాన్ని చేశానన్నారు. 2018 సంవత్సరంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటినుండి రామగుండం ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పని చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు మెడికల్ కళాశాల, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఈ ప్రాంతానికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈ ప్రజా అంకిత యాత్ర ద్వారా పల్లె నిద్ర, బస్తీ నిద్రను చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుని సత్వరం పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రామగుండం కార్పోరేషన్ లో 350 కోట్ల రూపాయల నిధులతో ప్రతి డివిజన్‌లో ప్రజలకు మౌలిక వసతులను కల్పించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో విజయమ్మ పౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, మహిళా సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు కుట్టు శిక్షణ ఉచితంగా అందించామన్నారు. యువతకు జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ్య అవకాశాలు మెరుగుపరిచినట్లు చందర్ వివరించారు. ఈ ప్రాంత నిరుద్యోగ నిర్మూలన కోసం ఇండస్ట్రియల్ ఐటీ పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల తరహాలో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో చిరునామాగా మార్చేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, కొమ్ము వేణుగోపాల్, దొంత శ్రీనివాస్, కలవచెర్ల కృష్ణవేణి, జనగామ కవితా సరోజిని, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు చిలకలపల్లి శ్రీనివాస్, దొమ్మేటి వాసు, చిలకలపల్లి సతీష్, మెతుకు దేవరాజు, జెవీ రాజు, పర్లపల్లి రవి,ఆడప శ్రీనివాస్, ఆదర్ సండె సమ్మారావు, ఇరుగురాళ్ల శ్రావన్, మేకల అబ్బాస్, కిషోర్, మానుపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన సౌలభ్యంతో ప్రజల చెంతకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

- ప్రజల చెంతకు పాలన కోసం నూతనంగా 23 కొత్త జిల్లాలు
- పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయం ద్వారా మరింత వేగంగా అభివృద్ధి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



పెద్దపల్లి, సెప్టెంబర్ 09,(మనం ప్రతినిధి)పరిపాలన సౌలభ్యం ద్వారా ప్రజల చెంతకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నా రు. శనివారం రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్ద పల్లి జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలకు మెరుగైన పరిపాలనను అనేక నూతన పాలసీలను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయడం జరిగిందని మం త్రి అన్నారు. పరిపాలన సౌలభ్యంలో భాగంగా సీఎం కేసీఆర్ నూతనంగా 23నూతన జిల్లాలను ఏర్పాటు చేశారని, మొత్తం 33 జిల్లాలతో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు త్వరగా చే రుతున్నాయని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాలతో పాటు నూతనంగా రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలి టీలు, మండలాలు ఏర్పాటు చేశామని మంత్రి అన్నారు. పరి పాలన సౌలభ్యం ఫలాలు మన కళ్లముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, పట్టణాలలో జరిగిన అభివృద్ధే దీనికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రోడ్లు, డ్రై నేజీ, త్రాగునీరు, విద్యుత్ సరఫరా వంటి మౌళిక సదుపాయాల కల్పనలో దేశంలో మరే రాష్ట్రం సమీపంలో లేని విధంగా తెలంగాణ అభివృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. పంచాయతిరాజ్ శాఖలో నూతనంగా పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభించడం వలన పెద్దపల్లి జిల్లాలో ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన పనులు మరింత పర్యవేక్షణ చేసి త్వరితగతి న పూర్తయ్యే అవకాశం ఉందని, పర్యవేక్షక ఇంజనీర్ కార్యాల యాన్ని ఏర్పాటు చేసి ఇంచార్జీ సూపరింటెండెంట్ ఇంజనీర్‌ను నియమించామని మంత్రి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ గిరిష్‌బాబు, డివిజనల్ అకౌంట్ అధికారి బ్రహ్మ నందరెడ్డి, డిప్యూటీ ఈ ఈలు శంకరయ్య, దేవేందర్, జనార్ధన్, అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- 11 నుండి జరిగే సమ్మెను జయప్రదం చేయండి
- తెలంగాణ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్



మహబూబాబాద్, సెప్టెంబర్ 09 (మనం న్యూస్) : అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11 నుండి జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని, సమ్మె సందర్భంగా అంగన్వాడీలపై అధికారుల బెదిరింపు చర్యలు మానుకోవాలని సీఐటియు, ఏఐటీయూసీ అంగన్వాడీ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. శనివారం జిల్లా కేంద్రంలో స్థానిక వీరభవన్ నందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్వహించిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు , ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, అంగన్వాడి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకురాలు స్నేహ బిందు, ఎల్ ఆర్ ఈశ్వరి పాల్గొని మాట్లాడుతూ. సెప్టెంబర్ 11 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలంటూ పిలుపునిచ్చారు. దేశంలో ఐసిడిఎస్ ప్రారంభించి 48 సంవత్సరాలు అవుతుందని రానున్న రెండు సంవత్సరాల కాలంలో అర్ధ శతాబ్ది ఉత్సవాలు జరుకోబోతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. బే షరతుగా అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్ల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జరీనా తోపాటు ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నర్రస్రావన్ సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న ఏఐటీయూసీ నాయకులు వెలుగు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

- కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి



తొర్రూర్, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం మోత్యా తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా యాకన్న, భూక్యా ప్రవీణ్, భూక్యా నరేష్, గుగులోత్ నరేష్, గుగులోత్ నవీన్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ. పార్టీలో చేరిన వారు బిఆర్ఎస్ పార్టీ నిమరోసారిఅధికారంలోకితీసుకురావడానికికృషిచేయాలన్నారు.

## హక్కుల సాధనకు రణభేరికి తరలిన ఎరుకల కులస్తులు



పెద్దవంగర, సెప్టెంబర్ 09, (మనం న్యూస్): ఎరుకల కులస్తుల హక్కుల సాధనకై మహిళా రణభేరికి బయలుదేరి వెళ్లారు. శనివారం రోజున మండలంలో ఉన్నటువంటి ఎరుకల కులస్తులు తొర్రూర్ ఎల్ వై ఆర్ గార్డెన్ లో జరిగే ఎరుకల కులస్తుల హక్కుల సాధనకు, మహిళ రణభేరి జిల్లా స్థాయి సమావేశానికి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో బయలుదేరే వాహనాలకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఈదురు ఐలయ్య మాట్లాడుతూ ఎరుకల కులస్తుల పోరాటం న్యాయమైనదని, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లి వారి యొక్క హక్కులను కాపాడే విధంగా కృషి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మండల నాయకులు దుంపల సమ్మయ్య, పెద్దవంగర గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, మాజీ సర్పంచ్ రేణుక ఎరుకల సంఘం మండల అధ్యక్షులు జంపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రమేష్, మహిళా అధ్యక్షురాలు అనూష, వార్డు సభ్యులు ఎదునూరి సమ్మయ్య, నాయకులు మహంకాళి యాకయ్య, ఎరుకల సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు



పెద్దవంగర, సెప్టెంబర్ 09, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే టికెట్ కోసం పెద్దవంగర మండలం బొమ్మకల్లు గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ దరఖాస్తు పత్రాలను పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా రంగు రాము మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అభివృద్ధి చేయాలంటే ఒక్క బీజేపీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉంటుందని, ప్రజలు బిఆర్ఎస్ ను నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజల సంపూర్ణమైన మద్దతు బిజెపి పార్టీకే ఉన్నదని వ్యాఖ్యానించారు.

## కలసి పని చేద్దాం ఆత్మహత్యలు నివారిద్దాం

- దంతాలపల్లి తహశీల్దార్ టి. శ్రీనివాస రావు



దంతాలపల్లి, సెప్టెంబర్ 09 (మనం న్యూస్) : సెప్టెంబర్ 10ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్ లెన్స్ ఆధ్వర్యంలో దంతాల పల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆత్మహత్యలు వద్దు జీవితమే ముద్దు కలిసి పని చేద్దాం ఆత్మహత్యలు నివారిద్దాం అనే పోస్టర్‌ని దంతాలపల్లి తహశీల్దార్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ శ్రీ టీ. శ్రీనివాస రావు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్ లెన్స్ వ్యవస్థాపకుడు ప్రముఖ యువ కవి పున్నమి వెన్నెల రచయిత శ్రీశ్రీ కళా వేదిక తెలంగాణ రాష్ట్ర యువ జన విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీ చిర్ర సతీష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస రావు మాట్లాడుతూ మానవ జన్మ ఉత్తమమైనదని, జీవితంలో ఎన్నో సమస్యలున్నా ఆత్మవిశ్వాసం తో జయించి జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. పుస్తక పఠనం ద్వారా ఎన్నో సమస్యలు దూరం అవుతాయన్నారు. అనంతరం చిర్రా సతీష్ మాట్లాడుతూ ప్రపంచాన్ని పీడిస్తున్న సమస్యలలో ఆత్మహత్యల సమస్య ఒకటి అని, ఆత్మహత్యల నివారణ కు తమ సంస్థ పని చేస్తుందని అన్నారు. ఇప్పటి వరకూ 100కు పైగా ప్రభుత్వ పాఠశా లల్లో ఉచిత వ్యక్తిత్వ వికాస సదస్సులు నిర్వహించి 10,000 మందికిపైగా విద్యార్థులను చైతన్య పరిచినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆత్మహత్యల నివారణకు కృషి చేయాలని ఆయన కోరారు.అనంతరం దంతాల పల్లి మండల నూతన తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా తహశీల్దార్ శ్రీ టి. శ్రీనివాస రావు గారిని చిర్ర సతీష్ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు సోమారపు నవీన్ పాల్గొన్నారు.

## సంక్షేమ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి



తొర్రూరు, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): సంక్షేమ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డిని స్థానిక విశ్రాంతి భవనంలో మర్యాద పూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు న్యాయం జరగడంతో పాటు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఆనాటి సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని గుర్తు చేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని, ఎవరికైనా ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. నేను రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడినని ప్రజల కష్టం ఏమిటో నాకు తెలుసని నా జీవితం పూర్తిగా పాలకుర్తి ప్రజలకు అంకితమని అన్నారు. అధిష్టానం ఎవరికీ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కలిసి పనిచేస్తామని, పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లిని ఓడించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. పాలకుర్తిలో ఓడిన, గెలిచిన నిత్యం పాలకుర్తి ప్రజల వెంటే ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది అనిల్ గౌడ్, రాకేష్, బైరి సందీప్, మహేష్, సునీల్, అనిల్, సందీప్ రెడ్డి, సిద్దు, వంశీ, నాగార్జున, డి సందీప్, చంటి, గోపి, కృష్ణ, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక



కాజీపేట, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు తెలిపారు. శనివారం మడికొండ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో మడికొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీలో మండల గౌరవ అధ్యక్షుడిగా కుర్ర రవి గౌడ్ (సోమిడి), మండల గౌరవ సలహాదారుడిగా మడికొండ గౌడ సొసైటి అధ్యక్షుడు బుర్ర రాజ్ కుమార్ గౌడ్ (మడికొండ), మండల అధ్యక్షుడిగా మోడెం రాజేందర్ గౌడ్ (మడికొండ), కార్యదర్శిగా రాంపూర్ సొసైటీ అధ్యక్షుడు వీరాంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులుగా బండి రంజిత్ కుమార్ గౌడ్ (రాంపూర్), బండి సురేష్ గౌడ్ (టేకులగూడెం), గంగాపురం వేణు గౌడ్ (తరాల పల్లి) లను, సహాయక కార్యదర్శులుగా సట్ల నర్సింగ్ గౌడ్ (మడికొండ), నర్మెట సుధాకర్ (కడిపికొండ), బండి చరణ్ గౌడ్ (టేకులగూడెం) కార్యవర్గ సభ్యులుగా బండి రాజు, నాగపురి బ్రహ్మ, బండి రాజేష్, మడ్డి రాజారాం, సోషల్ మీడియా ఇంచార్జిలుగా గడ్డం రవీందర్ గౌడ్, బుర్ర సతీష్ గౌడ్, మాచర్ల క్రాంతి కుమార్ గౌడ్‌లను ఎన్నుకున్నట్టు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు మాచర్ల సదానందం, మడికొండ, రాంపూర్, తరాలపల్లి, సోమిడి గౌడసంఘం డైరెక్టర్లు, సభ్యులు, గీత కార్మికులు పాల్గొని నూతన కార్యవర్గానికి అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వం అందిస్తున్న పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే అరూరి రమేష్
- పలు మహిళా సంఘాల వార్షిక మహా సభలో ఎమ్మెల్యే అరూరి



పర్వతగిరి, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల కషి చేస్తోందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలం అన్నారం, కల్లెడ గ్రామాల మహిళా సంఘాల వార్షిక మహాసభకు శనివారము ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. మహిళా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణలు, పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చెసుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. బిఆర్ఎస్ పరిపాలనలోనే రాష్ట్రంలోని మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలిపారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న విఓఏల గౌరవ వేతనాలను పెంచి మహిళల పట్ల తన అభిమానాన్ని కేసీఆర్ చాటుకున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదని, మహిళలు ఆత్మగౌరవంతో బతికే విధంగా చర్యలు తీసుకుంటున్న సీఎం కేసీఆర్‌కి ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాళోజీ కవితలు స్పూర్తిదాయకం

- ఎస్పీ చంద్ర మోహన్



మహబూబాబాద్, సెప్టెంబర్ 09. (మనం ప్రతినిధి): కాళోజీ నారాయణ రావు కవితలు మనకు ఎంతో స్పూర్తి దాయకమని జిల్లా ఎస్పీ జీ. చంద్ర మోహన్ అన్నారు. శనివారంనాడు ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కవులలో కాళోజీ ప్రముఖులని తన కవితలతో తెలంగాణ ప్రజలను ప్రభావితం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడానికి ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఎంతో కృషి చేశారని అన్నారు. స్వతంత్ర దృష్టి, స్వతంత్ర భావన కాళోజీ కవిత్వానికి వ్యక్తిత్వానికి వన్నెతెచ్చాయన్నారు. ఆ మహనీయుని పుట్టిన రోజును తెలుగుభాష దినోత్సవంగా జరుపుటకుంటుందని అన్నారు. తెలంగాణపై వారికి ఉన్న ఆశయాలను స్పూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు బంగారు తెలంగాణ కోసం శ్రమించాలని భవిష్యత్ తరాల కోసం అనునిత్యం ప్రతి ఒక్కరు కష్టపడాలని భావి తరాల కోసం బంగారు బాట వేయాలని పోలీస్ శాఖ సిబ్బందికి జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ రమాకాంత్, డి.సి. అర్.బి. సీఐ శ్రీనివాస్ ,అర్.ఐలు భాస్కర్, అనిల్, సొమ్మల్లు, అర్.ఎస్.ఐలు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మసంస్థాపనార్ధం కలం పట్టిన కవి కాళోజీ



మహబూబాబాద్, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): ప్రజలకో సంధర్మ సంస్థా నార్ధం నారాయణరావు కలం పట్టినారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నవీన్ రావు మాట్లాడుతూ 'ఒక్క సిరచుక్కా లక్ష మెదళ్లకు 'కదలిక అని ఎలుగెత్తి చాటిన, నిత్య చైతన్య శీలి, ప్రజా కవి, కాళోజి అని అంటూ కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ, తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమంలోనూ, కవిగా, రాజకీయ పోరాట యోధుడిగా కాళోజీ క్రియాశీలక పాత్ర పోషించారాన్నారు. జీవితాంతం ప్రజా గొంతుకగా బతికిన కాళోజి చిరస్మరణీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ పాలకమండల సభ్యులు పెద్ది సైదులు, లైబ్రేరియన్ జి విజయేందర్, రుద్రారపు వీరేందర్, బి భూలక్ష్మి,పిడుగు వెంకన్న, చల్లమల్ల వెంకటరమణ, భూక్య శంకర్ అరుణ, అశ్విని, తదితరులు పాల్గొన్నారు

## రెడ్యానాయక్‌ను విమర్శించే నైతిక హక్కు సంగీతకు లేదు

- ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మద్దిరాల వీరస్వామి



దంతాలపల్లి, సెప్టెంబర్ 09(మనం న్యూస్): డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే డియస్ రెడ్యానాయక్‌ను విమ ర్శించడం సరైనది కాదని భారత రాష్ట్ర సమితి ఎ స్సి సెల్ మండల అధ్యక్షుడు మద్దిరాల వీరస్వా మి అన్నారు. బిజెపి నియోజకవర్గ నాయకురాలు నరసింహులపేట జెడ్పిటీసీ భూక్యా సంగీత తన స్థాయిని మించి ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను విమర్శిస్తున్నారని అన్నారు. సంగీత కు జెడ్పిటీసీ, ఎంపిటీసీ టికెట్లు ఇచ్చి గెలిపించిన రెడ్యానాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అను నిత్యం డోర్నకల్ నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేసే నాయకుడి పై తప్పుడు స్టేట్మెంట్లు ఇవ్వకూడదని అన్నారు. మరోసారి ఇష్టం వచ్చినట్టుగా విమర్శిస్తే బిఆర్ఎస్ పార్టీగా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు నరేష్ రామానుజపురం సర్పంచ్ ధర్మారపు నాగయ్య, నాయకులు ఉప్పలయ్య వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలుగా భవాని



గార్ల, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): గార్ల మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలుగా బుద్దారం గ్రామానికి చెందిన బాసిపంగు భవానీని నియమితులయ్యారు. బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా చేతుల మీదుగా నియామక పత్రం భవానికి అందించారు. అనంతరం భవాని మాట్లాడుతూ తన ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రెండవసారి ఎమ్మెల్యేగా హరిప్రియను గెలిపించడానికి పార్టీ నాయకులతో కలసి తన శక్తి మేరకు కృష్ణచేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ , ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, ఎంపీపీ మూడ్ శివాజీ చౌహాన్,ఎంపీటీసీ పోరం అధ్యక్షులు శీలంశెట్టి రమేష్,సర్పంచులు పొరం అధ్యక్షులు మౌతిలాల్, రైతు బందు సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ , కో ఆప్షన్ సభ్యులు ఖదీర్, బిఆర్ఎస్ నాయకులు వంగూరి అనిల్, శ్రీకాంత్, రెడ్డిమల్ల ఉమేష్, గద్దపాటి నర్సింహారావు,దూడపంగు శ్రీనునాగరాజు, దాసరి అలివేలు, తోట కొండలరావు, చెవుల మహేష్ మోహన్, లింగ య్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.35.40 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




- ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ
- పది సీట్లు గెలిచి కానుకగా ఇస్తాం : సభలో మంత్రి పువ్వాడ

మణుగూరు, బూర్గంపాడు, సెప్టెంబర్ 09. (మనం న్యూస్) : పినపాక నియోజకవర్గంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. రూ.35.40కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగ కాంతారావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బూర్గంపాడులో ఆర్ఎంఎస్ఏ నిధులు రూ.2.70 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అవరణలో డిఎంఎఫ్టి నిధులు రూ.2.70 కోట్లతో నిర్మించనున్న నూతన భవనం, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మణుగూరు శివారు హనుమాన్ టెంపుల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రథంగుట్ట అర్బన్ పార్క్ ను ప్రారంభించారు. అనంతరం పార్క్ అవరణంలో మొక్కలు నాటారు .మణుగూరులో ఎస్డిఎఫ్ నిధులు రూ.5 కోట్లతో టీఎస్ ఆర్టీసి నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మణుగూరు పురపాలక సంఘం పరిధిలో ఎస్డిఎఫ్ నిధులు రూ.25 కోట్లతో నిర్మించనున్న నూతన మున్సిపల్ కార్యాలయ భవనం, సీసీ రోడ్స్, సీసీ డ్రైన్స్ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు

**పది సీట్లు గెలిపించుకుని కేసీఆర్‌కు కానుకగా ఇస్తాం : పువ్వాడ**

మణుగూరు మండల కేంద్రంలోని కిన్నెర కల్యాణ మండపంలో ప్రభుత్వ విప్ రేగ కాంతారావు అధ్వర్యంలో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో మంత్రి మాట్లాడారు. పినపాక ఎమ్మెల్యే బుల్లెట్ మాదిరి ఉన్నాడు. పని చేసే ఎమ్మెల్యే దొరకడం పినపాక నియోజకవర్గ అదృష్టం. తన సమయం మొత్తం కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తాడు. నాకు వ్యక్తిగతంగా బాగా తెలుసు.. సెక్రటేరియట్ లో చూస్తూనే ఉంట. ఆర్టీసి నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఅర్ ఇచ్చిన ఎస్డిఎఫ్ నిధుల నుండి రూ.5 కోట్లు వెచ్చించడం మంచి విషయమని మంత్రి పేర్కొన్నారు. ప్రజా రవాణా, ప్రజల అస్తి.. పౌర సేవల కోసం, మణుగూరు అభివృద్ధి కోసం రూ.25 కోట్లు కేటాయించచ్చిడం వారికే సాధ్యమైందన్నారు. దండాలు పెట్టుకుంటు. తల నిమురుకుంటు. మెడ వంకర పెట్టి కౌగులిలించుకుంటే జరిగుతదా అభివృద్ధి అని ప్రశ్నించారు. నిధుల వేట కోసం రేగ కాంతారావు నిత్యం తిరుగుతారు. అలాంటి మంచి ఎమ్మెల్యే ఉండటం మీ అదృష్టం. ఇలాంటి వాళ్ళను గెలిపించుకోవాలి. బిఆర్ఎస్ ప్రభుత్వంను తెచ్చుకోవాలనానరు. కాంగ్రెస్ పార్టీకి బ్యాటరీ ఛార్జింగ్ ఏ ఉండదు. అది ఏనాడో ఎప్పుడో తుప్పపట్టిపాయింది. మళ్ళీ పని చేయదు. కరోనా సమయంలో మీరేం చేశారు..? గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్తాం. మేం పనిచేశామని. బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసింది.. కార్యకర్తలు తమకు తోచిన రీతిలో పని చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు 16వేల మందికి పోడు భూములు పట్టాలు ఇచ్చినం..కొన్ని ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఏం చేసింది. గోదావరి వరదలు వచ్చాయి.. ప్రజల ప్రాణాలు ఒక్క ప్రాణం అంటే ఒక్క ప్రాణం పోకుండా కంటికిరెప్పలా కాపాడుకున్నాం. గోదావరి అటువైపు నేను. ఇటు వైపు రేగ కాంతారావు వరదల్లో పని చేశాం. మీరేం చేశారు..? ఎక్కడ నిద్రపోయారో చెప్పాలన్నారు. అలాంటి వాళ్ళను మనం గెలిపించుకోవాలలి. మనకు పని చేసే వారినే మనం గెలిపించుకోవాలి. ముఖ్యమంత్రి కేసీఅర్ మన జిల్లా రైతాంగం కోసం, ప్రజల కోసం రూ.13వేల కోట్ల రూపాయల సీతారామ ప్రాజెక్టను తీసుకొచ్చి లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్ట్ తెచ్చారు. మనం కేసీఅర్‌కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5సీట్లు, ఖమ్మం జిల్లాలోని 5 సీట్లు గెలిపించుకుని కానుకగా ఇవ్వాలని కోరారు.



## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన వినయ్ రెడ్డి



ఆర్మూర్, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): మండలంలోని గోవిందపేట్ గ్రామానికి చెందిన పాత్రికేయుడు గోలి పురుషోత్తం తండ్రి ఆనందం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం ఆయన కుటుంబాన్ని ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనందం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

## పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- అదనపు సిపి జయరాం



బోధన్, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని అదనపు సిపి జయరాం సూచించారు. శనివారం బోధన్ పట్టణంలో పోలీసులు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణం లోని అన్ని మతాల పెద్దలు వినాయక నిమజ్జన, మిలాద్ ఉన్ నబీ పండగలు ఒకే రోజు నిర్వహించడం వల్ల ఎటువంటి ఇబ్బందులు కలు గకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో బోధన్ అర్డిఒ రాజగౌడ్, బోధన్ ఇంచార్జి ఎసిపి రవీందర్ రెడ్డి, మున్సి పల్ కమిషనర్ ఖమర్ హైమద్, బోధన్ టౌన్ ఎస్ఎచ్ఒ ప్రేమ్ కుమా ర్, బోధన్ రూరల్, రుద్రూర్ సిఐలు శ్రీనివాస్ రాజు, జయేశ్ రెడ్డి, బోధన్ రూరల్, రుద్రూర్, వర్ని, ఎడపల్లి, రెంజల్ ఎస్ఐలు హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బి.సత్యప్రసాద్



ఖమ్మం, సెప్టెంబర్ 09. (మనం బ్యూరో : ఖమ్మం జిల్లా నూతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బి. సత్యప్రసాద్ శనివారం బాధ్య తలు స్వీకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులుని ర్వహిస్తున్న బి.సత్య ప్రసాద్, ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా శనివారం అయన నూతన కలెక్టరేట్‌లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు.

## బిజెపి కార్యాలయానికి తరలిన కాజీపేట నాయకులు



కాజీపేట, సెప్టెంబరు 09, మనం న్యూస్ : హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా దరఖాస్తు చేయడానికి బిజెపి హనుమకొండ జిల్లా కాజీపేట నాయకులతో కలిసి శనివారం ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు భద్రకాళీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో భారీ కార్ల కాన్వాయ్ తో ర్యాలీగా వెళ్లి దరఖాస్తును బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కేంద్ర కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట నుండి జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగు గౌడ్, సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామి, కాయిత రాజ్ కుమార్ యాదవ్, అధికార ప్రతినిధి చాంద్ పాషా, సుంచు వేణు, విజయ్, ప్రశాంత్, రమేష్, చిలువేరు చిరంజీవి, కోల జీవన్, శ్రీనివాస్, మామిడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మస్కట్‌లో కురిసిన దేవుని ప్రసన్నత

- అద్భుతమైన వాక్యాన్ని అందించిన దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ

శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ, బ్లెస్సీ వెస్లీ ఒమాన్ దేశం నుండి మస్కట్‌లో జరుగుచున్న సభలలో దేవుని వాక్యం అందిస్తున్నారు. వేలాదిమంది దేవుని ప్రజలు ఆ సభలలో పాల్గొని ఆత్మీయ దీవెనలు పొందుకున్నారు. సమస్త ఘనత మహిమ దేవునికి చెల్లునని అన్నారు.

# జై కాంగ్రెస్... ఛీ బీఆర్ఎస్...!

- ప్రజల్లో కేసీఆర్ పాలనపై అపనమ్మకం పెరుగుతోంది
- రోజురోజుకి ఆ పార్టీ గ్రాఫ్ దిగజారుతోంది
- ఎక్కడ చూసిన హస్తం పార్టీదే హవా
- జిల్లా కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయబాబు
- 46, 15వ డివిజన్‌లలో గడప గడపకు కాంగ్రెస్



ఖమ్మం, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసిన జై కాంగ్రెస్ అంటున్నారని. బీఆర్ఎస్ అంటేనే ఛీ కొడుతున్నారని ఖమ్మం డీసీసీబీ మాజీ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయబాబు పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని 46, 15వ డివిజన్ లలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ఇంటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు మువ్వా వివరించారు. తమ పార్టీకి ఓటు వేసి ఆశీర్వాదించాలని కోరారు. ఈ సందర్భంగా మువ్వా మట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్ది ప్రజల్లో కేసీఆర్ పాలనపై అపనమ్మకం పెరుగుతోందని తెలిపారు. రోజురోజుకి ఆ పార్టీ గ్రాఫ్ దిగజారిపోతుందని విమర్శించారు. హస్తం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ప్రజలందరూ తహతహలాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మువ్వాతో పాటు కార్పొరేటర్ మలీదు జగన్, ఓబీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, బోడా శ్రావణ్ కుమార్, చల్లా రామకృష్ణ రెడ్డి, కాంపాటి వెంకన్న, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, శీతల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు



తొగుట, సెప్టెంబర్ 09, మనం న్యూస్: తొగుట ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లింగంను సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎల్లారెడ్డిపేట సర్పంచ్ సిరినేని గోవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కుంభం రఘోత్తంరెడ్డి, మంగ నర్సింలు, మాధవరెడ్డిగారి చంద్రారెడ్డిలు పోలీస్ స్టేషన్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజాప్రతినిధుల తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఎస్ఐని సన్మానించిన వారిలో ఏఎంసి డైరెక్టర్ మద్యాల కిరణ్‌కుమార్‌రెడ్డి, చిప్ప నర్సింలు, యువజన నాయకులు కోల శ్రీనివాస్ గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో రేపు గురుపూజ మహోత్సవం



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన గురు పూజ దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్రవహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11న సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డులో గురుపూజ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లాలోని 120 ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులతోపాటు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్‌లు పాల్గొంటారని, వారందరికీ ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రా రెడ్డి, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు హాజరవుతారని, జిల్లాలోని ప్రతి ప్రైవేటు పాఠశాల నుండి ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రవి పాల్గొన్నారు.

## సిద్దిపేట బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 09, మనం న్యూస్: సిద్దిపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం సిద్దిపేట నుండి బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఖరారు చేస్తుందన్న నమ్మకం ఉందన్నారు. సిద్దిపేట ప్రజల ఆశీస్సులతో ఈసారి తాను సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు పార్టీ కార్యాలయం నుండి బీజేపి శ్రేణులు భారీగా హైదరాబాద్ తరలి వెళ్లారు. పార్టీ కార్యాలయం వద్ద బీజేపి శ్రేణులు శ్రీకాంత్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ భారీగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు నర్సింహారెడ్డి, కుమారస్వామి, పర్శరాములు, శ్రీనివాస్‌రెడ్డి, బుగ్గ రాజు, జిల్లా నాయకులు నరేష్, తిరుపతిరావు, రమేష్ గౌడ్, గోనె మార్కండేయులు, శివకుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రం, యాదవరావు,ప్రవీణ్, అనిల్, పద్మ, లక్ష్మి, లతారెడ్డిపాల్గొన్నారు.

# గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్, బిజెపి నేతలు



ఆర్మూర్, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో పాటు వివిధ ప్రజా, కుల సంఘాలకు చెందిన వారు శనివారం భారీ సంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరారు. మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామానికి చెందిన వీడీసీ ప్రతినిధులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, డొంకేశ్వర్ మండలం గంగాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపిలకు చెందిన నాయకులు, మాక్లూర్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన పద్మశాలీ సంఘం సభ్యులు, చిన్నాపూర్ గ్రామ మైనారిటీ సోదరులతో పాటు పలు కుల సంఘాల సభ్యులు, ఆర్మూర్ మండలం పిప్రి గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం సభ్యులు, ఆర్మూర్ పట్టణంలో మామిడిపల్లి ఎస్ ఎస్ కె సర్వసమాజ్ సభ్యులు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో పెద్ద ఎత్తున బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. అంకాపూర్‌లోని జీవన్ రెడ్డి నివాసంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బిఆర్ఎస్ బాట పట్టారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఇస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమానికే ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు పట్టం కడుతున్నారని ఆయన తెలిపారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ కార్మికులకు పెన్షన్ చెల్లించాలి

- ఐఎఫ్టీయు నాయకులు మల్లేష్



బోధన్, సెప్టెంబర్ 09 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా పెన్షన్లు అందించాలని ఐఎఫ్టియు నాయకులు మల్లేష్ అన్నారు. శనివారం అమ్దాపూర్ గ్రామం బీడీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2014 నుండి బీడీలు చేస్తూ, పీఎఫ్ సభ్యులుగా ఉండి కూడ అర్థంపర్థం లేని కటాఫ్ డేట్ మూలంగా జీవన భృతి రానటువంటి కార్మికులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం జీవనభృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బీడీ కార్ఖానాలు కార్మికులకు నెలలో నాలుగు రోజుల నుండి పది రోజులలోపే పని కల్పిస్తున్నారని, దీనితో వారి కుటుంబాల పోషణకు చాలా భారంగా మారిందన్నారు. బీడీ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న 2016 లను 4,000 లకు పెంచాలన్నారు. ఈ నెల 12న తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చలో నిజామాబాద్ కార్యక్రమానికి బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, గోదావరి, లక్ష్మి, భాగ్య, సునంద తదితరులతో పాటు బీడీ కార్మికులందరూ పాల్గొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

- వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి
- కాన్గల్ గ్రామంలో ఇద్దరికి బిసిబంధు పంపిణీ



తొగుట, సెప్టెంబర్ 09, మనం న్యూస్: సంపద పెంచడం, ప్రజలకు పంచడం సీఎం కేసీఆర్ ధ్యేయమని, అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని తొగుట వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి కొనియాడారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో కాన్గల్ గ్రామానికి చెందిన నిమ్మ రాజుస్వామి, కమ్మరి వెంకటచారిలకు దుబ్బాకలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంజూరైన బిసిబంధును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కులవృత్తులకు ఎంతో ప్రధాన్యత ఉందని, 60 ఏళ్ల సమైక్యాంధ్ర పాలనలో కులవృత్తుల వారికి పాలకులు ఆదుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ చొరవతో నేడు బిసి బంధు కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ తరహా పథకాలు అమలు చేయడంలేదని, కాంగ్రెస్ బీజేపి నాయకులు మాత్రం ఇక్కడ రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. బిసిబంధు రాని వారు ఆందోళన పడవద్దని, ఇది నిరంతరం ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోవర్ధన్, రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# పట్టాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మించుకోవాలి

- పిల్లలను బాగా చదివించుకోండి
- జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి




నంద్యాల, సెప్టెంబర్ 09,మనం న్యూస్ : నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాలు పొందిన ప్రతి ఒక్కరు గృహాలు నిర్మించుకుని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులను సూచించారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమతరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తోందన్నారు. ఇందులో భాగంగా నంద్యాల పట్టణంలోని నూనెపల్లి హరిజనవాడ, విజయపురి కాలనీ, మూలసాగరం, షాదిక్ నగర్ తదితర ప్రాంతాల్లోని అర్హులైన 255 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ గహాలు నిర్మించుకొని తన సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బొమ్మల సత్రం నుండి నూనెపల్లె వరకు రోడ్డుకిరు వైపులా ఉన్న పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి ఏవైనా సమస్యలు తలెత్తితే గహ నిర్మాణ శాఖ, మున్సిపల్ అధికారులను సంప్రదించి పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. కొత్త ఇంటి నిర్మించుకొని కొత్త జీవితం ప్రారంభించాలని... అలాగే పిల్లలందరినీ బాగా చదివించి పేదరికం నుండి బయట పడాలని కోరారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన నాడు నేడు, అమ్మబడి తదితర సంక్షేమ కార్యక్రమాల ఫలాల లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత వేగంగా అభివద్ధి చెందుతోందని కొత్త కొత్త పరిశ్రమలు కూడా జిల్లాలో నెలకొల్పడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని జెసి వివరించారు.నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల నిరంతర సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరస్తోందన్నారు. ఇందులో భాగంగానే అర్హులైన ప్రతి పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ఇంటిపట్టాతో పాటు గృహాన్ని కూడా నిర్మించి ఇస్తోందన్నారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవడంతో పాటు పిల్లలను కూడా బాగా చదివించి ఉన్నత స్థాయిలో జీవించాలని ఆకాంక్షించారు. స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ చేయడంతో పాటు నివసించే కాలనీకి జగనన్న కాలనీ నామకరణం చేస్తున్నామన్నారు. పేదలు నిర్మించుకునే ప్రతి ఇంటికి ప్రభుత్వము 1,80,000 రూపాయలు ఉచితంగా అందజేస్తుందన్నారు. అలాగే కాలనీలో త్రాగునీటి వసతి, డ్రైనేజీ కాలువలు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు అన్నిటిని సమకూరుస్తున్నామన్నారు. పొదుపు లక్ష్మి సభ్యులు ఉంటే వారికి కూడా అదనంగా మరో 35,000 రూపాయల రుణం అందించేందుకు కషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కర్ణాటక అక్రమ మద్యంపై తరలింపుపై సబ్ పోలీసుల గట్టి నిఘా



ఆదోని, సెప్టెంబర్ 09. మనం న్యూస్ : అక్రమ కర్ణాటక మద్యం తరలింపుపై సబ్ పోలీసులు గట్టి నిఘా ఉంచారు. శనివారం మండలంలోని పెద్ద పెండేకల్లు గ్రామ సమీపంలో హనుమప్ప దేవాలయం వద్ద అక్రమ మద్యం తరలిస్తున్న పింజరి హుస్సేన్ సాబ్ ఇస్వీ గ్రామం,హమీద్ కామవరం, కాసింకమవరంతో పాటు పెద్ద పెండేకల్లు గ్రామానికి చెందిన గోపాల్ కలిసికట్టుగా అక్రమ సంపాదన కోసం కెఎ05 ఎంబి7538 నెంబర్ గల ఫోర్డ్ ఐకాన్ వాహనంలో 30 కర్ణాటక మద్యం బాక్సులు మిట్టు మధ్యాహ్నం 12బీ30లకు తరలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు సబ్ సిఐ హరికష్ణ నేతత్వంలో ఎస్సై శివప్రసాద్, మరో ఎస్సైతో పాటు సిబ్బంది తనిఖీలు చేపట్టి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, అక్రమమద్యాన్ని, వాహనాన్ని సీజ్ చేశారు. నిందితులను రిమాండ్కు పంపుతున్నట్లు విలేకరుల సమావేశం ద్వారా సిఐ హరికష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ హరికష్ణ మాట్లాడుతూ నేటితరం యువకులు చెడు అలవాట్లకు బానిసై అక్రమ సంపాదనపెన దృష్టి పెట్టి కుటుంబాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని, ఒక్కసారి భార్య, పిల్లలపై దృష్టి పెట్టి చేసే పనులు సక్రమంగా ఉండాలని, అప్పుడే కుటుంబాలలో వెలుగులు నింపిన వారవుతారని తెలియజేశారు. ఎక్కడైనా ఎవరైనా సరే అక్రమ మద్యం తరలింపుకు పాల్పడినట్లు తెలిస్తే చెప్పు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి మహాపల్లకి మహోత్సవ ఆహ్వానం అందజేత



కోసిగి, సెప్టెంబర్ 09, (మనం న్యూస్) : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా చివరి సోమవారం మహాపల్లకి మహోత్సవ కార్యక్రమం కోసిగి మండలం కందుకూరు గ్రామంలో జరుగుతున్న ఉత్సవాలకు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరులోని భీమా నిలయం నందు టిటిడి బోర్డు సభ్యులు శ్రీ వై. సీతారామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి మహా పల్లకి మెత్సవమునకు ఆహ్వానించిన వైయస్సార్సీపీ మండల కన్వీనర్ బెట్టనగౌడ్,మండల నాయకులు నాడిగేని నాగరాజు, కందుకూరు గ్రామ నాయకులు తాయన్న, నాగిరెడ్డి, దేవేంద్ర, వీరయ్య గౌడ్, వీరారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ తీరును ఖండించిన రామాంజనేయులు

కౌతాళం, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): కౌతాళం మండల కేంద్రంలో జనసేన మండల నాయకుడు రామాంజనేయులు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నాయుడు అరెస్టును తీవ్రంగా ఖండించారు విరుతోపాటు జనసేన నాయకులు భారీ సంఖ్యలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆధారాలు చూపించకుండా అర్ధరాత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. గతంలో విశాఖపట్నంలో జనసేన పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగిందని నాయకులు గుర్తు చేశారు అలాగే ఏ తప్పు చేయని జనసేన పార్టీ నాయకులపై మర్డర్ కేసులు పెట్టి జైలుకు నెడుతున్నారంటూ విమర్శించారు అన్నారు 2024లో కచ్చితంగా జనసేన టిడిపి పార్టీ వైసీపీకి గద్దెదించి ప్రభుత్వాన్ని స్థాపిస్తుంది అని తెలిపారు జనసేన పార్టీ మండల నాయకులు డిమాండ్ చేశారు.

# పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

- కొనసాగిన నిరసన దీక్ష




కర్నూలు, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆశపోగు పరమేష్ మాదిగ, పాముల కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కల్లూరు సీనియర్ నాయకులు కాశపోగు సూరిలు డిమాండ్ చేశారు శనివారం శ్రీకష్ణదేవరాయల సర్కిల్ రెండవ రోజు నిరసన దీక్ష కార్యక్రమం పాముల కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ,షెడ్యూల్డ్ కులాలలో ఉన్న 59 కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల ఫలాలు అందాలని విద్యా ఉద్యోగ రంగాలలో షెడ్యూల్ కులాలు సంపూర్ణంగా అభివద్ధి చెందాలని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణ జరగాలని మహా జననేత మందకష్ణ మాదిగ నాయకత్వంలో 29 సంవత్సరాలుగా సుదీర్ఘమైన పోరాటం చేస్తున్న విషయం తమరికి తెలియంది కాదు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేస్తున్న షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ పోరాటంలో 48 మంది ప్రాణత్యాగం చేశారు మరెన్నో కుటుంబాలు వర్గీకరణ కోసం జీవితాలను త్యాగం చేసి వర్గీకరణ జరగాలని పోరాటం చేశాయి. 1994వ సంవత్సరం నుంచి చేస్తున్న మా పోరాటానికి ఆనాటి గౌరవ చంద్రబాబు గారి ప్రభుత్వం వర్గీకరణ చేయడం ద్వారా కేవలం నాలున్నర సంవస్తారాలలో 22500 ఉద్యోగాలు అదేవిధంగా వేలాది విద్యా అవకాశాలు రావడం జరిగింది.2004 వ సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ రద్దయిన తర్వాత మరో పోరాటానికి సిద్ధమై ఇరవై సంవత్సారాలుగా చేస్తున్న మా పోరాటానికి ఆనాటి కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి మమ్ములను మోసం చేసింది.2014 వ సంవత్సారలంలో అధికారంలోకి రావడానికి ఆనాటి భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్నటువంటి నరేంద్ర మోడీ షెడ్యూల్ కులాల వర్గీకరణ చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి వంద రోజుల్లో వర్గీకరణ చేస్తారని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలం పాటు వర్గీకరణ చేయకుండా వంచనకు గురిచేసింది అయితే ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగు అమతకాల ప్రత్యేక సమావేశాలలో షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగలకు మరియు అనుబంధ కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నుంచి 22వ తారీకు వరకు జరుగు మాదిగల నిరసన దీక్షలను కొనసాగిస్తామని తెలియజేస్తున్నాము ఈకార్యక్రమంలో కలమండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ మాదిగ,ఫోటోగ్రాఫి డేవిడ్ మాదిగ,ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు ములకలపల్లి సుందర్ మాదిగ,మల్లెపోగు చందు మాదిగ,నాగరాజు మాదిగ, ఎమ్మార్పియస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులతో తెలుగుదేశం పార్టీ గెలుపును ఆపలేరు

- వై నాగేశ్వరరావు యాదవ్ తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్



కర్నూలు సెప్టెంబర్ 09. మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ ఆరెస్తున్న ఖండిస్తూ శనివారం కర్నూలులోనే తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం జరిగినది సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ,ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమశిట్టి వెంకటేశ్వర్లు ,తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్ , బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకష్ణుడు ,పరమేష్ ,యల్లప్ప ,అబ్బాస్, బాలు, సురేష్ గౌడ్, చంద్రబోస్, ప్రభాకర్, గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాసి రాజ్యాంగం ఈ భారతదేశానికి ఇచ్చాడు. దాంట్లో భాగంగా పాలక ప్రభుత్వం, ప్రతిపక్షాలు, ప్రజలు, అధికారులు,వ్యవస్థ, ఇవన్నీ ఉంటాయి కానీ ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని అ భివృద్ధి బాటలో ఉంచి ఇతర రాష్ట్రాలకు దీటుగా మన ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దిన నాయకున్ని తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయం అని ఓర్వలేక ఇలాంటి తప్పుడు కేసులు బనాయించి మా ఆది నాయకుడిని అరెస్టు చేపి యడం దారుణం.ఈ సైకో వైసీపీ నాయకులను విసిగిపోయారు పిచ్చి పరా కాష్టకు చేరింది కాబట్టే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేపించారు. ఈరో జు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు బ్లాక్ డే. ఈ వైసీపీ నాయకుల తప్పు తెలుసుకుని మా నాయకుడిని వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాము.సైకో ప్రభుత్వానికి తుడిచి పెట్టేంత వరకు నిద్రపోము. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ,తెలుగుదేశం పార్టీ వైపు ప్రజల యొక్క మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది రాబోయే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయం.

# న్యాయదేవత సిగ్గుతో తలదించుకునే పరిస్థితి

- టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు బి.టి. నాయుడు ఆరోపణ

నంద్యాల, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బస చేసిన నంద్యాల పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ను శనివారం తెలలవారుజామున పోలీస్ బలగాలతో డిఐజి రఘురామిరెడ్డి యస్.పి.లు, డి.యస్.పి.లు, సి.ఐ.లు, యస్.ఐ.లు, 500 మంది పోలీస్లతో చుట్టుముట్టి అరెస్ట్ చేయడం పట్ల న్యాయ దేవత సిగ్గుతో తలదించుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేశారని కర్నూల్ జిల్లా తెలుగదేశం పార్టీ అధ్యక్షులు బిటి నాయుడు విమర్శించారు. బండి ఆత్మకూరు నిరసన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో బిటి నాయుడు మాట్లాడుతూ యఫ్.ఐ.ఆర్.లో పేరు లేకపోయినా అరెస్టు చేయడం డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగానికి, మరియు భారత పార్లమెంట్లో చేసిన చట్టాలకు విరుద్ధమని అన్నారు. నిన్న రాత్రి 12 గంటల సమయంలో చంద్రబాబుని అరెస్టు చేస్తారన్న ముందస్తు సమాచారం తనకు అందడంతో వెంటనే నేను చంద్రబాబునాయుడు బసచేసిన నంద్యాల ఆర్.కె. ఫంక్షన్హాల్కు చేరుకోవ డం జరిగిందన్నారు. వత్తిరీత్యా న్యాయవాధినైన నేను అక్కడ డి.ఐ.జి. గారితో పాటు అక్కడికి వచ్చిన పోలీస్ అధికారులతో న్యాయపరంగా యఫ్.ఐ.ఆర్.లో పేరులేని వ్యక్తులను అరెస్టు చేసే అధికారం ఎవ్వరికి లేదనీ తనతో పాటు న్యాయవాదులము సుమారు 5 గంటల పాటు వారిని నిలువరించడం జరిగిందన్నారు.ఎట్టకేలకు తెల్లవారు జామును 5 గంటలకు నన్ను మరియు నాతోపాటు తెలుగుదేశంపార్టీ నాయకులందరిని అరెస్టు చేసి బండి అత్మకూరు పోలీస్ స్టేషను తరలించడం చేశారని,ఆ తర్వాత చంద్రబాబునాయుడుని విజయవాడకు తీసుకొని వెళ్లిన పిమ్మట బండి అత్మకూరులో ఉంచిన పార్టీ నాయకులను సొంత పూచికత్తుపై విడుదల చేశారన్నారు .వెంటనే బండి ఆత్మకూరు యన్.టి.ఆర్. సర్కిల్ నందు నిరసన కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతం జగన్మోహన్రెడ్డి గారి పాలన ఎమర్జెన్సీని తలపిస్తుందనీ, దేశద్రోహులను, తీవ్రవాదులను అరెస్టు చేసినట్లు అర్ధరాత్రి అరెస్టులు చేయడం భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని అగౌరవపర్చడమేననీ గతంలో స్కిల్ డెవలప్మెంట్కు సంభందించి కేసులో ఏమాత్రం ప్రమేయం లేని చంద్రబాబు ఇరికించడానికి జగన్కు అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల కాలం పట్టిందా ? అని ప్రశ్నించారు. ఆర్థిక నేరగాడైన జగన్ 16 నెలలు జైలు జీవితం గడిపి బెయిల్ పై బయట ఉన్నారు. కనుక ప్రతి ఒక్కరిని జైలుకు పంపించి తప్తి చెందాలని ఉబలాటపడుతున్న సైకో జగన్కు త్వరలోనే ప్రజలు బుద్ది చెప్పడం తధ్యమనీ ఆయన వివరించారు. ఐ.పి.సి. సెక్షన్ 409 క్రింద నాబ్బెయిలబుల్ కేసు నమోదు చేసి పోలీస్ వ్యవస్థను దుర్వినియోగ పరిచారని, ఈ రోజు జరిగిన సంఘటనతో న్యాయదేవత సిగ్గుతో తలదించుకుంటుందని తెలుపుతూ అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు గారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలం కలిసి జిల్లా దిగ్బందం చేస్తామని, తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలియజేశారు.అరెస్టు అయిన వారిలో బీద రవిచంద్రయాదవ్, బి.సి. జనార్ధన్ రెడ్డి, బి.వి. జయనాగేశ్వరరెడ్డి, బుడ్డా రాజశేఖరరెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి భూమా జగత్ విఖ్యాత రెడ్డి, మౌలానా ముస్తాక్ అహ్మద్, దాశెట్టి శ్రీనివాసులు. ఇతర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నామమాత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక



జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 09, (మనం న్యూస్) జూపాడు బంగ్లా మండలంలో నామమాత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 12 పంచాయతీల్లో 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన 787 పనులకు గాను ఖర్చు చేసిన రూ 6.09 కోట్ల నిధుల పై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామి కార్యలయ ఆవరణంలో పీడీ రామచంద్రారెడ్డి అధ్యక్షతన శనివారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డీఆర్పీలుఆయా గ్రామాల్లో పనుల్లో గుర్తించిన లోపాలను అధికారులకు వివరించారు. వివిధ పనుల్లో జరిగిన అక్రమాల పై రూ.43,414 రికవరీ,జరిమాన రూ.18,500 ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు పీడీ సలీం భాషఏపీడీ అన్వరాబేగం, విజిలెన్స్ అధికారి బాలజీనాయక్, క్వాలిటీ కంట్రోల్ అధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్



జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 09, (మనం న్యూస్): మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జూపాడు బంగ్లా మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల బాలబాలికలకు ఈనెల 11 తారీకు బాలురు 12వ తారీకు బాలికలు యు 14 యు 17 విభాగాలలో కబడ్డీ కోకో వాలీబాల్ బాల్ బ్యాడ్మింటన్ బ్యాట్మెంటన్ త్రోబాల్ కెన్నికాయిట్ యోగ అథ్లెటిక్స్ మొదలగు క్రీడాంశాలలో మండలంలోని గవర్నమెంట్ స్కూల్ గ్రౌండ్ నందు టోర్నమెంట్కం సెలక్షన్స్ జరుగునని మండల కోఆర్డినేటర్ పి శ్రీనివాసులు తెలియజేశారు

## టీటీడీ పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డికి సన్మానం



మంత్రాలయం, సెప్టెంబర్ 09, (మనం న్యూస్ : టీటీడీ పాలక మండలి సభ్యులుగా ఎంపికైన వై. సీతారామిరెడ్డికి, శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యులు జంగం సుజాత శంకర్, ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు రేణుకమ్మ, జగదీష్ స్వామి శనివారం పూల మాలలు, దుశ్యాలవ వేసి ఘనంగా సన్మానించారు. వీరితో పాటు బసవరాజు, వీరభద్ర, మల్లేష్ స్వామి, చంద్ర స్వామి, వీరేష్ స్వామి, చిన్న శంకర్ స్వామి తదితరులు ఉన్నారు.

## నారా చంద్రబాబునాయుడుని తక్షణమే విడుదల చేయాలి

- మండల టీడీపీ నాయకులు



ప్యాపిలి, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ ప్యాపిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల కండువాలతో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.. నాయకులకు, కార్యకర్తలకు బ్లాక్ డే . చంద్రబాబు నాయుడుని తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు,నిరసన కార్యక్రమాలు చేపడతాం తెలిపారు. నిరసనలో బూశెట్టి చిన్న సుంకయ్య, గండికోట రామసుబ్బయ్య, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గొల్ల రామ్మోహన్ యాదవ్, గడ్డం అంకిరెడ్డి, సుదర్శన్ ప్రసాద్ రెడ్డి, నడిగడ్డ నాగేంద్ర గండికోట పెద్ద రామాంజనేయులు, కొంగనపల్లి మధు, ప్రిన్సిపాల్ మధు, రామచంద్రుడు, చల్ల వీర,ఖాజా పీరా, మౌలాలి రెడ్డి, మల్లి, కలచట్ల రామచంద్రుడు, బర్మ శ్రీధర్, ఎస్కే వలి పూజారి శివకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపురం కొరకు విరాళం అందజేత



కౌతాళం, సెప్టెంబర్ 09 (మనం న్యూస్ ): కౌతాళం మండల పరిధిలోని ఉరుకుందలో వెలిసిన శ్రీ నరసింహా ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు అమరవై ( జోగులాంబ గద్వాల్ ) వాస్తవ్యులు గండ్ల గంగాధర్ తండ్రి గండ్ల వీరన్న వారు ?.1,00,116/- విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన పర్యవేక్షకులు జేకే మల్లికార్జున మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.




# 21వ శతాబ్దం చాలా ముఖ్యమైనది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): జీ20 శిఖరాగ్ర సదస్సులో ఆతిథ్య దేశాధినేత హోదాలో ప్రారంభోపన్యాసం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచంలో ఒకరిపై ఒకరికి నమ్మకాన్ని కోల్పోయేలా చేసిందని.. ఈ పరిస్థితుల్లో మనమందరం పరస్పరం నమ్మకంతో కలిసి ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కొవిడ్ 19లాంటి మహమ్మారిని తరిమికొట్టిన విధంగానే.. యుద్ధంతో ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. 21వ శతాబ్దం చాలా ముఖ్యమైనదని.. పాత సమస్యలకు కొత్త పరిష్కారాలు చూపాలన్నారు. భారత్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఢిల్లీలో నిర్వహిస్తున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో ఆతిథ్య దేశాధినేత హోదాలో శనివారం ఉదయం ప్రారంభోపన్యాసం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' మంత్రంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. చర్చలు ప్రారంభించే ముందు మొరాకో భూకంపంపై విచారం వ్యక్తం చేశారు. భూకంప మతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మొరాకోకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీ20 అధ్యక్ష హోదాలో భారత్ మీకు స్వాగతం పలుకుతోంది. ప్రస్తుతం 21వ శతాబ్దంలో ప్రపంచానికి కొత్త దిశ, దశ సూచించడానికి ఇదే కీలక సమయం. పాత సవాళ్లు ఇప్పుడు కొత్త సమాధానాలు కోరుతున్నాయి. అందుకనే మనం హ్యూమన్ సెంట్రిక్ అప్రోచ్‌తో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో పేద, సంపన్న దేశాల మధ్య భేదాలు, ఇంధనం నిర్వహణ, ఆహారం, హెల్త్, ఎనర్జీ, నీటి భద్రత వంటి సమస్యలకు సమాధానం కోసం ముందుకు వెళ్లాల్సిందే. భారత్ జీ20 అధ్యక్షతన దేశం లోపల, బయట అందరిని కలుపుకొని పోవడానికి ప్రతీకగా నిలిచింది. ఇది ప్రజల జీ20 అనడానికి నిదర్శనంగా మారింది. దేశంలోని 70పైగా నగరాల్లో 200కుపైగా జీ20 సదస్సులు జరిగాయని నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి అన్నారు. జీ20 కూటమిలో భాగస్వామిగా చేరింది ఆఫ్రికన్ యూనియన్. ప్రధాని మోదీ చేసిన ప్రతిపాదనకు కూటమిలోని అన్ని దేశాలు ఆమోదం తెలపడం వల్ల అధికారికంగా కూటమిలో చేరింది. కూటమిలో శాశ్వత సభ్యతం పొందడం వల్ల ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్షుడు అజలి అసొమనీకి స్థానం కల్పించారు. ఆయనను భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తీసుకువచ్చి శాశ్వత సభ్యుల వరుసలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ''సబ్‌కా సాథ్ భావనతోనే ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20 సభ్యత్వం ఇవ్వాలని భారత్ ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదనకు అందరూ అంగీకరిస్తారని నమ్ముతున్నాను. మీ అనుమతితో జీ20 సభ్యుడి హోదాలో ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్షుడు గ్రూపులో స్థానాన్ని స్వీకరించాలని ఆహ్వానిస్తున్నాను'' అని మోదీ ప్రకటించారు. ఇండియా పేరు మార్పుపై చర్చ జరుగుతున్న తరుణంలో 'భారత్' పేరుతో జీ20 సదస్సులో పాల్గొన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. జీ20 అధ్యక్ష హోదాలో ప్రారంభోపన్యాసం చేసిన మోదీ.. భారత్ నేమ్ బోర్డును ఉపయోగించారు.

# నేటి యుగంలో యుద్ధం ఉండకూడదు

## ఉక్రెయిన్ యుద్ధంపై తీర్మానం.. జీ20 ప్రకటనపై స్పందించిన ఉక్రెయిన్



జీ20 ఢిల్లీ డిక్లరేషన్ భూభాగాలను స్వాధీనం చేసుకునేందుకు బలప్రయోగం చేసే ముప్పు నుంచి దూరంగా ఉండాలని దేశాలను కోరింది. ఉక్రెయిన్‌లో సమగ్ర, న్యాయమైన, శాశ్వత శాంతిని నెలకొల్పాలని పిలుపునిచ్చింది. ఉక్రెయిన్‌లో యుద్ధానికి సంబంధించి రష్యా గురించి నేరుగా ప్రస్తావించకుండా అణ్వాయుధాల ఉపయోగం లేదా ముప్పు ఆమోదయోగ్యం కాదని సభ్య దేశాలు కోరాయి. యూఎన్ చార్టర్కు అనుగుణంగా అన్ని దేశాలు ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారం లేదా ఏదైనా దేశ రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా ప్రాదేశిక స్వాధీనం కోసం బెదిరింపు లేదా బలప్రయోగం నుంచి దూరంగా ఉండాలి అని జీ20 నాయకులు ఆమోదించిన ప్రకటనలో తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి సభ్య దేశాలు ఇండోనేషియా బాలీలో జరిగిన తీర్మానాన్ని పునరుద్ఘాటించాయి. ఐక్యరాజ్య సమితి నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రపంచ దేశాలు నడుచుకోవాలని పిలుపునిచ్చాయి. అణ్వాయుధ ప్రయోగాల ముప్పు ఉండకూడదని కోరాయి. 2022లో ఉజ్బెకిస్థాన్లో జరిగిన సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ.. 'నేటి యుగంలో యుద్ధం ఉండకూడదు' అని డిక్లరేషన్ పేర్కొంది.

ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చించారు. ప్రపంచ ఆహార, ఇందన భద్రత, సరఫరా గొలుసులు, ద్రవ్యోల్బణంపై యుద్ధం ప్రభావం చూపుతోందని తీర్మానించారు. కరోనా మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు నుంచి కోలుకుంటున్న దేశాలను ఉక్రెయిన్ యుద్ధం కష్టకాలంలోకి నెట్టేసిందని సభ్యదేశాలు అభిప్రాయపడ్డాయి. రష్యా, ఉక్రెయిన్ నుంచి ముడి పదార్థాలను ఎటువంటి అడ్డంకులు లేకుండా సరఫరా చేయాలని జీ20 సమ్మిట్ పిలుపునిచ్చింది. సంక్షోభాలకు శాంతియుత పరిష్కారాలు, దౌత్యం, చర్చలు చాలా ముఖ్యమైనవని ఈ డిక్లరేషన్ అభిప్రాయపడింది.అంతర్జాతీయ ఆర్థిక సహకారానికి జీ20 ప్రధాన వేదిక అని పునరుద్ఘాటిస్తూ.. జీ20 భౌగోళిక, రాజకీయ, భద్రతా సమస్యలను పరిష్కరించడానికి వేదిక కానప్పటికీ, జీ20 నాయకులు ఈ సమస్యలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన పరిణామాలను కలిగిస్తాయని అంగీకరించారు.

### స్పందించిన ఉక్రెయిన్

ఉక్రెయ్ని రష్యా దాడికి సంబంధించి జీ20 గ్రూప్ దేశాల ఉమ్మడి ప్రకటన పట్ల గర్వపడాల్సిన పనిలేదని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం పేర్కొంది. రష్యా గురించి ప్రస్తావించనందుకు విమర్శలు గుప్పించింది. ఉక్రేనియన్ పక్షం జీ20 సమావేశంలో పాల్గొన్నట్లయితే పరిస్థితిని వివరించే అవకాశం ఉండేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒలేగ్ నికోలెంకో ఫేస్‌బుక్‌లో రాశారు.




# విదేశీ అగ్రనేతలకు దేశీయ రుచులు

- జాఫ్రానీ గుచ్చీ పులావ్.. కుర్‌కురీ బెండీ..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన జీ20 ప్రత్యేక విందు కోసం ప్రపంచ నాయకులు భారత్ మండపానికి చేరుకున్నారు. వారికి రాష్ట్రపతి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం శుభాకాంక్షలు తెలిపారు. జీ20 శిఖరాగ్ర సదస్సులో ప్రపంచ అగ్రనేతలకు భారతీయ వంటకాలను రుచి చూపించారు. ఈ మేరకు భారత్ మండపం వద్ద వంటకాలను సిద్ధం చేశారు. ఈ రెండు రోజులు పాటు ఈ వీవీపీ సదస్సుకు ఐటీసీ హోటల్స్ ఆహారాన్ని అందిస్తున్నాయి. వివిధ దేశాల అగ్రనాయకులు బ్రేక్ ఫాస్ట్ మాత్రం వారివారికి కేటాయించిన విడిది హోటళ్లలోనే పూర్తిచేస్తారని ప్రభుత్వ వర్గాలు ఓ ఆంగ్లపత్రికకు వెల్లడించాయి. లంచ్, స్నాక్స్, డిన్నర్, పానీయాలను మాత్రం భారత్ మండపంలో స్వీకరిస్తారు. అందు కోసమే ఐటీసీ హోటల్స్ తమ పాకశాస్త్ర నిపుణులు మొత్తాన్ని అక్కడికే చేర్చింది. వసుధైక కుటుంబం థీమ్లో మెనూ సిద్ధం చేయడం కోసం వీరిని వినియోగిస్తోంది.

భారత్లోని మసాలా, సుగంధ ద్రవ్యాల విశిష్టతను విదేశీ అతిథులకు తెలియజేసేలా మెనూను సిద్ధం చేశారు. తందూరీ ఆలూ, కుర్కురీ బెండీ, జాఫ్రానీ గుచ్చీ (ఒకరకమైన పుట్టగొడుగులు) పులావ్, పన్నీర్ తిల్వాల వంటివి శనివారం లంచ్లో అందిస్తున్నారు.

డిన్నర్లో పెరుగు, చిరుధాన్యాలు, చట్నీతో కూడిన చాట్ ఏర్పాటు చేశారు. ఇక మెయిన్ కోర్స్లో పనసపండుతో చేసిన గాలెట్టె (బ్రెడ్ వంటి ఫ్రెంచి వంటకం), గ్లేజ్డ్ ఫారెస్ట్ మష్రూమ్, చిరుధాన్యాల వంటకాలు, కేరళ రెడ్రైస్, వివిధ రకాల బ్రెడ్లతోపాటు ముంబయి పావ్ కూడా అందిస్తారు.

ఇక అతిథులు ఎక్కువగా ఇష్టపడే డెజర్ట్లో యాలకులు, ఊదలతో చేసిన మధురిమ అనే పుడ్డింగ్, ఫిగ్ పీచ్ కంపోట్, ఆంబెమొహార్ క్రిస్పీస్, పాలు-గోధుమలతో చేసిన నట్స్ ఉంటాయి.

పానీయాల్లో కశ్మీరీ ఖావా, ఫిల్టర్ కాఫీ, డార్జిలింగ్ టీ, పాన్ ఫ్లేవర్డ్ చాక్లెట్ ఏర్పాటు చేశారు.



# ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం

జీ20 కూటమిలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆఫ్రికన్ యూనియన్ జీ20లో శాశ్వత సభ్యత్వం పొందింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదించిన ప్రతిపాదనను అన్ని సభ్య దేశాలు స్వాగతించాయి. స్వాగతించారు. నేడు భారత్ మండపంలో జరిగిన వన్ ఎర్త్ సెషన్ ప్రారంభోపన్యాసంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని ప్రతిపాదించగా.. అందరు సభ్యుల అంగీకారంతో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ప్రధాని మోడీ యూనియన్ ఆఫ్ కొమొరోస్ ప్రెసిడెంట్, ఆఫ్రికన్ యూనియన్ ఛైర్పర్సన్ అజాలి అసోమానిని జీ20 హై టేబుల్లో కూర్చోవాలని ఆహ్వానించారు. ఆనందోత్సాహాలు, చప్పట్ల మధ్య, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అసోమానీని తన సీటుకు తీసుకెళ్లారు. ఆ తర్వాత ప్రధాని మోడీ, అసోమానీ ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. మీ అందరి మద్దతుతో ఆఫ్రికన్ యూనియన్ను ఎ20లో చేరాలని ఆహ్వానిస్తున్నాను అని ఎ20 సమ్మిట్లో ప్రధాని మోడీ అన్నారు. గ్లోబల్ సౌత్లోని ఈ కీలక కూటమిని ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల ఎలైట్ గ్రూప్కి తీసుకురావాలనే ప్రతిపాదనకు మంచి స్పందన లభించింది. దీంతో 55 దేశాల ఆఫ్రికన్ యూనియన్ జీ20లో శాశ్వత సభ్యత్వం పొందింది. ఆఫ్రికన్ యూనియన్ జీ20 సభ్యత్వం కోసం భారత్ చాలా కాలంగా ఒత్తిడి చేస్తోంది. ఈ ఏడాది జూన్లో ఆఫ్రికన్ యూనియన్ను గ్రూపింగ్లో శాశ్వత సభ్యుడిగా చేయాలని కోరుతూ ప్రధాని మోదీ జీ20 నేతలకు లేఖ రాశారు. ఆఫ్రికన్ యూనియన్ అనేది ఆఫ్రికన్ ఖండంలోని దేశాలను రూపొందించే 55 సభ్య దేశాలతో కూడిన ప్రభావవంతమైన సంస్థ. దాదాపు 130 కోట్ల జనాభా కలిగిన ఏయూ ఇందులో చేరడంతో జీ20 కూటమి ప్రపంచానికి మరింత చేరువైనట్లైంది. జీ20 కూటమిలో ఇప్పటి వరకు ఏయూ నుంచి కేవలం ఒక్క దక్షిణాఫ్రికా మాత్రమే సభ్యదేశంగా ఉంది. కానీ, ఇప్పుడు భారత్ చొరవ, సభ్యదేశాల అంగీకారంతో ఆఫ్రికన్ యూనియన్ శాశ్వత సభ్యత్వాన్ని పొందింది.

జీ20లో ఏయూ చేరడమనేది ఇటు కూటమితో పాటు ఆఫ్రికాకు కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అగ్ర దేశాలు ఎన్నో ఆఫ్రికాలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. చైనా ఇప్పటికే ఆఫ్రికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండడంతో పాటు భారీ స్థాయిలో రుణాలు ఇచ్చే దేశంగా కూడా ఉంది. రష్యా కూడా ఇక్కడి దేశాలకు ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఉంది. గల్ఫ్ దేశాలూ అక్కడ భారీ స్థాయిలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇతర యూరప్ దేశాలు కూడా పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. కూటమికి కూడా చాలా లాభాలున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్యానికి కేంద్రంగా మారనుంది. ఆఫ్రికాలో ప్రపంచానికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయి. ప్రపంచంలో 60శాతం పునరుత్పాదక శక్తి వనరులు ఆఫ్రికా ఖండంలోనే ఉండడం గమనార్హం. ఖనిజాలకు కూడా ఆఫ్రికా నిలయంగా ఉంది. లిథియం-అయాన్ బ్యాటరీల తయారీలో కోబాల్ట్ కీలక ఖనిజం. ప్రపంచవ్యాప్తంగా లభించే కోబాల్ట్లో సగానికి పైగా కాంగో(డీఆర్సీ)లోనే ఉన్నట్లు ఇటీవల వెల్లడించిన నివేదికలో ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఇలా ఆఫ్రికాలోని వనరులను ఉపయోగించుకుని కొన్ని దేశాలు లాభాలు పొందుతున్నాయనే వాదన కూడా ఉంది.



# జీవ ఇంధనంపై ప్రపంచ కూటమి ఏర్పాటు

## ప్రధాని మోడీ కీలక ప్రకటన

దేశ రాజధానిలో జరుగుతున్న జీ20 సమ్మిట్లో రెండో సెషన్ ప్రారంభమైంది. జీ20 సమ్మిట్లో ప్రధాని మోడీ మొదటి సెషన్లోనే అనేక ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. జీ20 తొలి సెషన్ను ముగించిన అనంతరం ప్రధాని మోదీ ఈరోజు మీడియాతో మాట్లాడారు. జీవ ఇంధనంపై ప్రపంచ కూటమిని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. క్లీన్ ఫ్యూయల్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి జీవ ఇంధనంపై ప్రపంచ కూటమని ఏర్పాటు చేయడానికి అంగీకరించినట్లు ప్రధాని వెల్లడించారు. ఈ కూటమిలో ప్రపంచమంతా చేరాలని కోరారు. ఈ చొరవలో చేరాలని భారతదేశం యావత్ ప్రపంచాన్ని ఆహ్వానిస్తోందని ప్రధాని అన్నారు. పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉన్నామని ప్రధాని అన్నారు. జీ20 సదస్సులో, పర్యావరణం, వాతావరణ పరిశీలనల కోసం జీ20 ఉపగ్రహ మిషన్ 'జీ20 శాటిలైట్ మిషన్ ఫర్ ఎన్విరాన్మెంట్ అండ్ క్లైమేట్ అబ్జర్వేషన్'ను ప్రారంభించాలని భారతదేశం ప్రతిపాదించింది. గ్రీన్ క్రెడిట్ ఇనిషియేటివ్స్పై కలిసి పని చేయాలని జీ20 దేశాలను ప్రధాని మోడీ కోరారు. దీనితో పాటు పెట్రోల్లో ఇథనాల్ కలపడాన్ని 20 శాతానికి పెంచడానికి భారతదేశం ప్రపంచ స్థాయి చొరవను ప్రతిపాదించింది. సమ్మిళిత శక్తి పరివర్తన కోసం ట్రిలియన్ల డాలర్లు అవసరమని, అభివృద్ధి చెందిన దేశాలు ఇందులో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ప్రధాని అన్నారు. జీ-20 సమ్మిట్ తొలి సెషన్ తర్వాత ప్రధాని మోదీ పలు కీలక ప్రకటనలు చేశారు. జీ20 సమ్మిట్లో ఢిల్లీ డిక్లరేష్న ఏకాభిప్రాయానికి వచ్చినట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. ఏకాభిప్రాయాన్ని ప్రకటిస్తూ దీనిని సాధ్యం చేసేందుకు కృషి చేసిన జీ20 షెర్పాలు, మంత్రులు, ఇతర అధికారులకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. సదస్సు తొలిరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, యూకే పీఎం రిషి సునాక్, ఆస్ట్రేలియా పీఎం ఆంథోనీ అల్బనీస్, జపాన్ పీఎం ఫుమియో కిషిడా, చైనా పీఎం లీ కియాంగ్, ఇండోనేషియా అధ్యక్షుడు విడోడో, సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ లూలా డా సిల్వా మొదలైన ప్రముఖ ప్రపంచ నాయకులతో సమావేశమయ్యారు.

# జీ20 అతిథుల ముందు.. వాస్తవాలను దాచిపెడుతున్నారు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 : దేశ రాజధానిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సుందరీకరణ పనుల్లో భాగంగా దిల్లీ లోని మురికివాడలను కూల్చివేసి, అక్కడి ప్రజలను తరలించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. కేంద్రంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచ నేతల ముందు వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. జీ20 సదస్సు కోసం కొన్ని రోజులుగా దిల్లీలో విస్తత ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే కోతులు, ఇతర జంతువులు వేదిక ప్రాంగణం వద్దకు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇక, సుందరీకరణ కోసం మురికివాడల్లోని ప్రజలను తొలగించి, అవి కనబడకుండా గ్రీన్ షీట్లతో కవర్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన కొన్ని దశ్యాలు కాంగ్రెస్ సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో ఇవి కాస్తా వైరల్ అయ్యాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. ''మన పేద ప్రజలను, జంతువులను కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతోంది. జీ20 సదస్సు కోసం మన దేశానికి విచ్చేసిన అతిథుల నుంచి వాస్తవాలను దాచిపెట్టాల్సిన అవసరం లేదు'' అని ఎక్స్ (ట్విటర్)లో రాసుకొచ్చారు. ఇదిలా ఉండగా.. జీ20 సదస్సుకు విచ్చేసిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. శుక్రవారం రాత్రి భారత ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. అయితే వీరిద్దరి మధ్య జరిగిన భేటీలో 'దిల్లీలో మురికివాడల తొలగింపు' అంశం చర్చకు వచ్చిందా అని అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం ప్రతినిధిని ఓ విలేకరి అడిగారు. దీనికి ఆ ప్రతినిధి బదులిస్తూ.. అమెరికా, భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడమే మా ద్వైపాక్షిక సంబంధాల ముఖ్య ఉద్దేశం. దీని గురించే ఇరు దేశాధినేతలు చర్చించుకున్నారు అని తెలిపారు.

# మొరాకోలో మృత్యుఘోష..

మర్రాకేశ్: ఆఫ్రికాలోని మొరాకోలో సంభవించిన భూకంపం అక్కడ కనీవినీ ఎరుగని నష్టాన్ని కలిగించింది. శుక్రవారం రాత్రి సంభవించిన భారీ భూకంపం తీవ్రతకు వందల మంది ప్రాణాలు కోల్పోవడంతోపాటు అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. మృతుల సంఖ్య ఇప్పటికే 1,037కి చేరుకోగా.. మరో 1,204 మంది గాయాలపాలయ్యారు. వీరిలో 721 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రోడ్లు కూడా ధ్వంసం కావడంతో మారుమూల ప్రాంతాలకు రెస్క్యూ సిబ్బంది వెళ్లేందుకు ఆటంకం ఎదురవుతోంది. దీంతో అక్కడి మృతులు, క్షతగాత్రుల పరిస్థితి తెలియరాలేదు. పర్యాటక ప్రాంతమైన మర్రాకేశ్కు నైరుతి దిశగా 71కిలోమీటర్ల దూరంలో శుక్రవారం రాత్రి ఈ భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై తీవ్రత 6.8గా నమోదైందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) వెల్లడించింది. ముఖ్యంగా చారిత్రక ప్రాంతమైన అల్ హౌజ్లో ప్రమాద తీవ్రత అధికంగా ఉంది. గత 120ఏళ్లలో అక్కడ ఇంతటి ప్రకృతి విపత్తు ఎన్నడూ సంభవించలేదు. అక్కడి పురాతన కట్టడాలు భూకంపాలను తట్టుకునే విధంగా లేకపోవడంతో నష్టం తీవ్రత అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది వెతుకుతున్నా కొద్ది మృతదేహాల సంఖ్య భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం. ఊహించని భూకంప విపత్తును ఎదుర్కొనేందుకు మొరాకో రాజు మొహమ్మద్ VI సైన్యాన్ని రంగంలోకి దిగాలని ఆదేశించారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టడంతోపాటు క్షేత్రస్థాయిలో తాత్కాలిక ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇతర దేశాల సహాయం అవసరం ఉన్నప్పటికీ మొరాకో ప్రభుత్వం అధికారికంగా అటువంటి సహాయాన్ని కోరలేదని అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడించాయి.




# వరల్డ్ నెంబర్ వన్ అల్కారెజ్ అవుట్..

ప్రపంచ నెంబర్ వన్ టెన్నిస్ స్టార్ కార్లోస్ అల్కారెజ్ కూడా యూఎస్ ఓపెన్ నుంచి తప్పుకున్నాడు. సెమీఫైనల్ వరకు దూసుకొచ్చిన అతను.. కీలకమైన మ్యాచ్లో మెద్వెదేవ్ చేతిలో ఓటమి చవిచూశాడు. సెమీస్ ఓటమితో ఈ టోర్నీ నుంచి తప్పుకున్నాడు. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్గా ఈ టోర్నీలో అడుగు పెట్టిన అల్కారెజ్ పోరాటం ముగి సింది. సెమీస్ వరకు అద్భుతమైన ఆటతీరుతో దూసుకొచ్చిన అల్కా రెజ్.. రికార్డులు బద్దులు కొడుతూ టైటిల్ డిఫెండ్ చేసుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ మెద్వెదేవ్ ఎగ్రెసివ్ ప్లే ముందు అతను నిలవలేకపోయాడు. మొదటి రెండు సెట్లలో మెద్వెదేవ్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. ఈ రెండు సెట్లలతో తన ఫస్ట్ సర్వ్లో మెద్వెదేవ్ 88 శాతం సక్సెస్ సాధించాడు. దీంతో అల్కారాజ్పై ఒత్తిడి తీవ్రమైంది. బ్రేక్ పాయింట్లు సాధించడంలో కూడా అనుకున్నంత సక్సెస్ సాధించలేక పోయాడు. దీంతో ఈ మ్యాచ్లో మెద్వెదేవ్ 7-6 (3), 6-1, 3-6, 6-3 తేడాతో విజయం సాధించాడు. కేవలం మొదటి, మూడో సెట్లో మాత్ర మే అల్కారెజ్ గట్టి పోటీ ఇచ్చాడు. మూడో సెట్లో గెలిచాడు. కానీ మిగతా రెండు సెట్లలో అతనికి మెద్వెదేవ్ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఈ మ్యాచ్లో అద్భుతంగా ఆడి విజయం సాధించిన మెద్వెదేవ్.. ఫైనల్లో జొకోవిక్తో తలపడతాడు. ఇక ఈ మ్యాచ్ ఓడిన అల్కారెజ్.. తన నెంబర్ వన్ ర్యాంకు కూడా కోల్పోనున్నాడు. ఈ క్రమంలో తన ఓటమి గురించి మాట్లాడిన ఈ స్పెయిన్ స్టార్.. తనకు ఇలాంటి మ్యాచులు హ్యాండిల్ చేసే మెచ్యూరిటీ లేదని అన్నాడు. ఆటలో సమస్యలు వస్తే.. సొల్యూషన్స్ వెతకడంలో తను దిట్ట అనే ఫీలింగ్ ఈ మ్యాచ్తో పోయిందన్నాడు. ఈ ఓటమి అనంతరం మాట్లాడిన అల్కారెజ్.. 'మెద్వెదేవ్ అద్భుతంగా ఆడాడు. నా దగ్గర ఆ ఆటకు జవాబు లేకపోయింది. మ్యాచ్ గెలవడానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా సమాధానాలు ఇవ్వగల ఆటగాళ్లలో నేను మెరుగైన వాడిని అని ఇంతకాలం అనుకున్నా. కానీ ఈ మ్యాచ్ తర్వాత నా మనసు మార్చుకుంటున్నా. ఇలాంటి మ్యాచులు హ్యాండిల్ చేసే మెచ్యూరిటీ నాకు లేదు. కాబట్టి దీని నుంచి నేను నేర్చుకోవాలి' అని చెప్పుకొచ్చాడు.

# మ్యాచ్ ఓడినా మనసులు గెలిచిన బోపన్న జోడీ..



పోరాటానికి వయసుతో సంబంధం లేదని నిరూపించిన భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న.. యూఎస్ ఓపెన్ పురుషుల డబుల్స్ విభాగంలో తుది మెట్టుపై తడబడ్డాడు. తన సహచరుడు, ఆస్ట్రేలియన్ ప్లేయర్ మాథ్యూ ఎబ్డెన్తో కలిసి యూఎస్ ఓపెన్ ఫైనల్ చేరిన బోపన్న.. ఈ ఘనత సాధించిన అత్యంత పెద్ద వయసు ప్లేయర్గా రికార్డు సృష్టించాడు. అదే జోరులో టైటిల్ నెగ్గిన అత్యంత పెద్ద వయసు ప్లేయర్గా మాత్రం రికార్డు సాధించలేకపోయాడు. డిఫెండింగ్ ఛాంపియన్లు రాజీవ్ రామ్, జో సాలిస్బరీ చేతిలో బోపన్న జోడీ ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్లో తొలి సెట్ను 2-6తో నెగ్గిన బోపన్న, ఎబ్డెన్.. ఆ తర్వాత అదే జోరు కొనసాగించలేకపోయారు. దీంతో 6-3, 6-4 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయి మ్యాచ్ కోల్పోయారు. ఈ ఓటమితో వీళ్లు రన్నరప్లుగా నిలిచారు. 2010 యూఎస్ ఓపెన్ తర్వాత ఇలా ఒక గ్రాండ్ స్లామ్ ఫైనల్ చేరడం బోపన్న కెరీర్లో ఇదే తొలిసారి కావడం గమనార్హం. అప్పుడు కూడా బోపన్న, ఖురేషీ జోడీ రన్నరప్లగానే నిలిచారు. ఇప్పుడు కూడా అదే ఫలితం రిపీట్ అయింది. 43 సంవత్సరాల ఆరు నెలల వయసులో కూడా కుర్రాళ్లతో పోటీ పడుతూ చెలరేగుతున్న బోపన్న.. యూఎస్ ఓపెన్ ఫైనల్లో కూడా క్రీడాస్ఫూర్తి చాటుకున్నాడు. ఈ మ్యాచ్ ఏడో గేమ్ మూడో సెట్లో అద్భుతమైన దృశ్యం అందర్నీ కట్టిపడేసింది. అప్పటికి 2-4తో ఆ గేమ్లో బోపన్న, ఎబ్డెన్ జోడీ వెనుకపడి ఉంది. ఇక ఆ సెట్లో కూడా 0-15తో వెనుకంజలోనే ఉంది. ఇలాంటి సమయంలో ప్రత్యర్థులు ఇద్దర్నీ కోర్టులో ఒకవైపు తీసుకురావడంలో బోపన్న జోడీ సక్సెస్ అయింది. ఆ వెంటనే ఓపెన్ కోర్టులోకి ఎబ్డెన్ అద్భుతమైన షాట్ కొట్టడంతో బోపన్న జోడీకి పాయింట్ దక్కింది. కానీ బోపన్న మాత్రం వెంటనే చైర్ అంపైర్ వద్దకు వెళ్లాడు. ఎబ్డెన్ కొట్టిన షాట్ తన భుజానికి రాసుకుంటూ పోయిందని, కాబట్టి ఆ పాయింట్ను ప్రత్యర్థులకే ఇవ్వాలని అడిగాడు. బోపన్న చెప్పే వరకు దాన్ని ఎవరూ గుర్తించకపోవడం గమనార్హం. ఆ తర్వాత రిప్లేలో చూస్తే బంతి బోపన్న భుజాన్ని చాలా లైట్గా టచ్ చేసినట్లు కనిపించింది. ఇది చూసిన ప్రేక్షకులు అతని క్రీడాస్ఫూర్తిని తెగ మెచ్చుకున్నారు. ఆ సెట్ను బోపన్న జోడీ గెలిచింది. కానీ ఆ తర్వాత తడబడి మ్యాచ్ ఓడింది. ఇలా బోపన్న భుజానికి బంతి తాకడాన్ని ఆ స్టేడియం మొత్తంలో ఇద్దరే గుర్తించారు. వాళ్లు బోపన్న, ఎబ్డెన్ మాత్రమే. వాళ్లే వెళ్లి పాయింట్ను ప్రత్యర్థికి ఇవ్వమనడంతో ప్రేక్షకులు కూడా ఆశ్చర్యపోయారు. దీని గురించి మ్యాచ్ అనంతరం మాట్లాడిన బోపన్న.. 'నా కెరీర్ మొత్తం నేను ఇలాగే ఉన్నా. స్కోర్ లైన్ ఏంటి? మ్యాచ్ ఎంత ముఖ్యం? అనేది పాయింట్ కాదు. ఏదైనా కరెక్ట్ కాకపోతే అది తప్పు అంతే' అని తేల్చి చెప్పాడు.

# వన్డేల్లో రాణించాలంటే..
# సూర్య ఏం చేయాలో చెప్పిన డివిలియర్స్!




వరల్డ్ కప్ టీంలో సూర్యకుమార్ యాదవ్ ఉన్నందుకు తనకు చాలా సంతోషంగా ఉందని సఫారీ లెజెండ్ ఏబీ డివిలియర్స్ అన్నాడు. టీ20ల్లో నెంబర్ వన్ బ్యాటర్గా ఉన్న సూర్యకుమార్.. వన్డేల్లో తన సత్తా చాటలేక పోయిన సంగతి తెలిసిందే. ఈ ఫార్మాట్లో 24 ఇన్నింగ్సులు ఆడిన సూర్య కేవలం రెండు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. కేవలం 24.33 సగటు మాత్రమే నమోదు చేశాడు. ఈ ఫార్మాట్లో తన ఆటతీరు ఏమాత్రం బాగలేదని సూర్య స్వయంగా ఒప్పుకున్నాడు కూడా. డివి లియర్స్ స్టైల్లో మైదానం నలుమూలలా ఆడటాన్ని అలవాటు చేసుకున్న సూర్యపై ఈ సఫారీ లెజెండ్ కూడా అభిమానాన్ని చూపించాడు. 'నేను సూర్యకు చాలా పెద్ద ఫ్యాన్. నేను ఎలా ఆడే వాడినో సూర్య కూడా దాదాపు అలాగే ఆడతాడు. కానీ వన్డేలను మాత్రం తను ఇంకా క్రాక్ చేయలేదు' అని డివిలియర్స్ అన్నాడు. 'అతనికి జస్ట్ చిన్న మైండ్ స్విచ్ కావాలి అంతే. ఆ తర్వాత వన్డేల్లో రాణించడానికి అవసరమైన అన్ని లక్ష ణాలు సూర్యలో ఉన్నాయి. వరల్ కప్ స్క్వాడ్లో సూర్య ఉండటం చూసి నేను చాలా సంతోషించా. ఈ మెగా టోర్నీలో అతనికి ఆడే అవ కాశం కూడా వస్తుందని ఆశిస్తున్నా. ప్రస్తుతం టీమిండియా బ్యాలెన్స్ చూస్తే.. అతనికి టీంలో చోటు దొరకడం కష్టమే అనిపిస్తోంది. కానీ వరల్ కప్ చాలా సుదీర్ఘమైన టోర్నీ. ఏం జరుగుతుందో చూద్దాం' అని చెప్పా డు. అదే సమయంలో వరల్ కప్ టీంలో చోటు దక్కని సంజూ శాంసన్ గురించి కూడా డివిలియర్స్ మాట్లాడాడు. సంజూ వద్ద కూడా క్రికెట్లో ఉండే అన్ని షాట్లు ఉన్నాయని, అయితే వన్డేలు ఆడేందుకు మైండ్ సెట్ మాత్రమే కొంత మారాలని అన్నాడు. వీళ్లిద్దరూ కూడా చాలా గొప్ప ప్లేయర్లని డివిలియర్స్ కొనియాడాడు. విండీస్ టూర్లో పెద్దగా రాణించని సంజూకు ఆసియా కప్లో కూడా చోటు దక్కని సంగతి తెలిసిందే.

# గోపీచంద్, శ్రీనువైట్ల కాంబినేషన్లో సినిమా




మన టాలీవుడ్ మ్యాచో హీరో గోపీచంద్ హీరోగా ఇపుడు ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అలాగే రీసెంట్గా రామ బాణం అనే సినిమాతో తాను పలకరించారు. అయితే గోపీచంద్ ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ ని అయితే లాక్ చేయడం జరి గింది. మన టాలీవుడ్లో తన సినిమాలకి అంటూ ఒక మార్క్ని సెట్ చేసుకున్న ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్లతో అయితే ఇప్పుడు గోపీచంద్ ఓ సినిమా చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. ఇదిలా ఉండగా ఈ ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ లో సినిమా ఈరోజే అనౌన్స్ కాగా హైదరాబాద్లో ముహూర్తంతో కూడా స్టార్ట్ అయ్యిం ది. మరి ఈ చిత్రం గోపీచంద్ కెరీర్ లో 32వ సినిమా కాగా దాదా పు ఐదేళ్ల తర్వాత కొత్త సినిమా చేస్తున్నారు. ఇక ఈ చిత్రంతో అయి తే సరికొత్త నిర్మాణ సంస్థ చిత్రాలయం ప్రొడక్షన్ హౌస్ టాలీవుడ్కి పరిచయం అవుతుండగా ఈ బ్యానర్లో మొదటి సినిమాగా అయితే దీనిని నిర్మాణం వహిస్తున్నారు.

# తెలంగాణ బ్యాక్డ్రాప్లో కొత్త సినిమా..

ఉయ్యాల జంపాల సినిమాతో డైరెక్టర్గా సూపర్ ఎంట్రీ ఇచ్చాడు విరించి వర్మ. విలేజ్ లవ్ స్టోరీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఇక ఈ సినిమాకు అక్కినేని నాగార్జున నిర్మాతగా వ్యవహరించాడు. ఆ తర్వాత నానితో కలిసి మజ్ను తెరకెక్కించాడు. ఈ సినిమా తర్వాత లాంగ్ గ్యాప్ తీసుకున్నాడు విరించి వర్మ. సుమారు ఏడేండ్ల విరామం తర్వాత మళ్లీ మెగా ఫోన్ పట్టాడు. ప్రస్తుతం వర్కింగ్ టైటిల్తో హైదరాబాద్లో షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలో మూవీ నుంచి మేకర్స్ టైటిల్ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీ టైటిల్ను 'జితేందర్ రెడ్డి' అని ఫిక్స్ చేసినట్లు మేకర్స్ వెల్లడించారు. దీనితో పాటు ఒక పోస్టర్ను కూడా వదిలారు. ఒక నాయకుడు ప్రజల కష్టాలు వింటున్నట్లు ఈ పోస్టర్ ఉంది. అయితే ఈ సినిమా కోసం పని చేస్తున్న నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తెలంగాణలో జరిగిన వాస్తవ సంఘటనల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా ఈ సినిమా ఉండబోతుందని తాజా సమాచారం. ముడుగంటి క్రియేషన్స్ డెబ్యూ సినిమాగా రాబోతున్న ఈ చిత్రానికి పాపులర్ మలయాళీ కంపోజర్ గోపీ సుందర్ సంగీతం అందించనున్నాడు.



# ఆనంద్ దేవరకొండ 'గం గం గణేశా' ఫస్ట్ లుక్ రిలీజ్



ఇటీవల లవ్ ఎమోషనల్ ఎంటర్టైనర్ మూవీ బేబీతో మంచి సక్సెస్ సొంతం చేసుకున్న యువ నటుడు ఆనంద్ దేవరకొండ తాజాగా నటిస్తున్న మూవీ గం గం గణేశా. కొత్త దర్శకుడు ఉదయ్ శెట్టి తెరకెక్కిస్తున్న మూవీ యొక్క ప్రమోషన్స్ని తాజాగా మేకర్స్ స్టార్ట్ చేసారు. రెండు చేతుల్లో గన్స్ పట్టుకుని ఉన్న హీరో ఆనంద్ దేవరకొండ ఫస్ట్ లుక్ పోస్టర్ని మేకర్స్ కొద్దిసేపటి క్రితం విడుదల చేసారు. ఈ పోస్టర్కి అందరి నుండి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. క్రైమ్ కామెడీ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ మూవీని హై లైఫ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి గ్రాండ్గా నిర్మిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్న గం గం గణేశా మూవీకి సంబందించిన టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ వంటి డీటెయిల్స్ అన్ని కూడా అతి త్వరలో వెల్లడి కానున్నాయి.

మనం సినిమా
manamcinema

# మెగాస్టార్ 156లో రకుల్ ప్రీత్ సింగ్!




మెగాస్టార్ చిరంజీవికి హీరోయిన్లు సెట్ అవ్వడం ఇబ్బందిగా మారిన సంగతి తెలిసిందే. ఇప్పటికే తమన్నా.. కాజల్ అగర్వాల్.. నయనతార లాంటి భామలు నటించడంతో మళ్లీ వాళ్లని రిపీట్ చేయలేని పరిస్థితి. కొత్త హీరోయిన్ తీసుకుంటే చిరంజీవికి వయసుకు మ్యాచ్ అవ్వడం కష్టం అవుతుంది. ఫాంలో ఉన్న ఏ భామని తీసుకురావలన్నా వయసు అడ్డంకిగా మారుతుంది. ఈ నేపథ్యంలో 156.. 157 చిత్రాల్లో హీరోయిన్లగా ఎవరు ఎంపిక అవుతారు? అన్నది ఆసక్తికరంగా మారింది. 157వ సినిమాకి సంబంధించి అనుష్క.. నయనతారని పరిశీలిస్తున్నారు. మరి 156వ సినిమాలో హీరోయిన్ పరిస్థితి ఏంటి? అంటే తాజాగా ఈ విషయం వెలుగులోకి వస్తుంది. ఈ సినిమాకి దర్శకుడు ఎవరు? అన్నది ఇంకా నిర్మాతలు ప్రకటించలేదు. స్వయంగా చిరంజీవి పెద్ద కుమార్తె సుస్మిత ఈ చిత్రాన్ని నిర్మించడంతో ఆమె అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్కి జోడీగా రకుల్ ప్రీత్ సింగ్ని రంగంలోకి దించే ఆలోచనలో రామ్ చరణ్ ఉన్నట్లు తెలిసింది. చరణ్కి మంచి స్నేహితురాలు. గతంలో తని ఒరువన్ రీమేక్లో నటించింది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య స్నేహం కొనసాగుతుంది. ఇప్పుడా స్నేహంతోనే డాడ్కి హీరోయిన్గా రకుల్ ఒప్పిస్తున్నట్లు సమాచారం. చరణ్ మాటను ఆమె కాదనే అవకాశం లేదు. పైగా చిరంజీవితో ఛాన్స్ అంటే ఏ హీరోయిన్ కాదంటుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.